నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
శుక్రవారం
29-3-2024
పేజీలు 12
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

### అంగరంగ వైభోగంగా శ్రీ సుదర్శన

## నారసింహా మహా యజ్ఞం

**- వేదమంత్రాలతో పులకించిన సింహగిరి -పరవశించిన భక్తకోటి**



సింహాచలం. మార్చ్ 28, మేజర్‌న్యూస్ : ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల ఆరాధ్య దైవం, భక్తకోటి ఇలవేల్పు సింహాచలం శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి ఆలయంలో శ్రీ సుదర్శన నారసింహ మహా యజ్ఞం అంగరంగ వైభవంగా కొనసాగుతుంది. ఈ మేరకు గురువారం స్వాతి నక్షత్రాన్ని(సింహాద్రి నాధుడు జన్మ నక్షత్రం ) మిగతా 2లో



## విశాఖ నాలుగు దిక్కుల్లో..

# ఎవరికి పట్టమో..!

- రాష్ట్రమంతా వైసీపీ స్వీప్ చేసినా... గతఎన్నికల్లో 4 దిక్కులు టీడీపీవే
- ఈ ఎన్నికల్లో 'తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణం'లో ఎవరు గెలుస్తారో..!
- పాగా వేసేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న వైసీపీ
- నిలుపుకొనే వ్యూహంలో టీడీపీ, జనసేన, బీజేపీలు



పి.ఎ.రావు
(సూర్యబ్యూరో-విశాఖపట్నం)

విశాఖ నాలుగు దిక్కులైన తూర్పు, పశ్చిమ, దక్షిణం, ఉత్తర అసెంబ్లీ నియోజకవర్గాలు ఎవరి పరమవుతాయి? రానున్న ఎన్నికల్లో ఓటరు నాడి ఏ విధంగా వుంటుంది? గత ఎన్నికల్లో వచ్చిన తీర్పే కొనసాగుతుందా? వైసీపీ వ్యూహాత్మ ఎత్తుగడతో మిగతా 2లో

### ఎలాంటి ప్రచారానికైనా

## అనుమతి తప్పనిసరి

**తేల్చిచెప్పిన జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున**

**రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం.. వివిధ అంశాలపై చర్చ**

**2024 మార్చి 27 నాటికి జిల్లా ఓటర్ల సంఖ్య 19,80,194 అని వెల్లడి**

**2024, ఏప్రిల్ 14వ తేదీ వరకు ఓటరు నమోదుకు, బదిలీకి అవకాశం**




విశాఖపట్నం, మార్చి 28, మేజర్‌న్యూస్: రాజకీయ పార్టీలు, అభ్యర్థులు చేపట్టబోయే ఎలాంటి ప్రచారానికైనా సంబంధిత ఎన్నికల అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాల్సిం దేనని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున తేల్చిచెప్పారు. జిల్లా వరకు జిల్లా ఎన్నికల అధికారి, అసెంబ్లీ నియోజవ ర్గాలకు సంబంధించి అక్కడి ఆర్.వో.లు అనుమతులు ఇస్తారని స్పష్టం చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ మీటింగ్ హాలులో గురువారం సమావేశం నిర్వహించారు. వివిధ అంశాలపై చర్చించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ పలు సందేహాలను నివృత్తి చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఇతర నిబంధనలపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, ఇతరులకు తెలియజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున పలు అం శాలపై మాట్లాడారు. జిల్లా స్థాయి, నియో జకవర్గ స్థాయిలో ప్రచారం నిర్వహించాలన్నా, రాజకీయ పరమైన కార్యకలాపాలు చేపట్టాల న్నా సంబంధిత ఎన్నికల మిగతా 2లో

## అరకు ఎంపీ స్థానంపై బిజెపి ప్రత్యేక శ్రద్ధ..!

**గిరిజన వర్గాల్లో పట్టు కోసం ప్రయత్నాలు**

**పొత్తులో మొదటిగా కోరిన ఎంపీ స్థానం ఇదే**

**కొత్తపల్లి గీతకు వరంగా మారనున్న వైనం**

(మన్యం జిల్లా ప్రతినిధి-జి గోపాలరావు)





పార్వతీపురం, మార్చి 28(మేజర్ న్యూస్).. ప్రధానమంత్రి మోడీ ఆలోచన దూర దృష్టి మేరకు ఎస్సీ ఎస్టీ వర్గాల్లో పట్టు కోసం తమ వంతు ప్రయత్నాలను బిజెపి నాయకత్వం ముమ్మరం చేస్తుంది. అనాదిగా కాంగ్రెస్ సాంప్రదాయ ఓట్ బ్యాంకుగా నిలుస్తున్న ఆయా వర్గాలను ఆకట్టుకోవడం ద్వారా తమ టార్గెట్ 400 ఎంపీ సీట్లు ఉంది సుస్థిర రాజకీయ వ్యవస్థగా నిలదొక్కుకోవాలన్న నిర్ణయానికి బిజెపి వచ్చినట్లు పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. ఆ కారణంతోనే రాష్ట్రంలో ఉన్న ఏకైక ఎస్టీ రిజర్వుడ్ ఎంపీ నియోజకవర్గం అయిన అరుకు ఎంపీ సీటును తెదేపా, భాజపా, జనసేన పొత్తులో భాగంగా బిజెపి మొదటిగా అరుకు స్థానాన్ని కోరుకుంది. ఇంతవరకు ఒక శాతం ఓటు బ్యాంకు కూడా లేని నియోజకవర్గం మిగతా 2లో

### 65 వార్డు లో..అడుగడుగునా

## అక్రమ నిర్మాణలే..

-భారీగా ప్రభుత్వ ఆదాయానికి గండి...

-కొమ్ము కాస్తున్న..కార్పొరేటర్..?

-చోద్యం చూస్తున్న అధికారులు



3లో

## మంచికి చోటు ఇవ్వండి..

## జరిగిన మేలుకు ఓటెయ్యండి

- పేదవాడి ఫ్యాన్ గుర్తు గుర్తుంచుకోండి.
- జెండాలు ఎన్ని కలిసినా ఫలితం. గుండుసున్నా.

: మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్



2లో



## పిఓగా విధి నిర్వహణ గొప్ప అవకాశం

**90 నిమిషాల ముందే మాక్ పోల్‌ల-జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి**

,విజయనగరంబ్యూరో, మార్చి 28:(మేజర్ న్యూస్): ఎన్నికల్లో పిఓ ల విధులు అత్యంత ప్రతిష్టాత్మకం అని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. పిఓ గా విధులు నిర్వహించడం గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఒక్క తప్పు కూడా దొర్లకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ, విధులు, ఈవిఎంలు, వివి ప్యాట్ల పనితీరుపై పిఓలు, ఏపివోలు మిగతా 2లో

# నారసింహ మహా యజ్ఞం

**మొదటిపేజీ తరువాయి**

పురస్కరించుకొని వేలాది మంది భక్తులు యజ్ఞంలో పాల్గొని స్వామి ని దర్శించుకున్నారు. ఒకవైపు సర్వాభరణాలతో గోవిందరాజు స్వామి,మరోవైపు శ్రీ సుదర్శన చక్ర పెరుమాళ్ ను వేద మంత్రాలతో మృధు మధుర మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోక్తముగా పూజాది కార్యక్రమాలు జరిపించారు. యజ్ఞంలో పాల్గొన్న భక్తులు గోత్రనామాలతో పూజలు జరిపించి వారికి యజ్ఞ ప్రసాదం, భోజన సదుపాయం కల్పించారు. యజ్ఞంలో పాల్గొన్న భక్తులంతా స్వర్ణ కవచ అలంకరణ లో ఉన్న సింహాద్రినాధుడు ను దర్శించుకుని సేవించుకున్నారు. యజ్ఞం మహా పూర్ణాహుతిలో జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ దంపతులు పాల్గొని పూజలు జరిపారు. ఆలయ ఈవో సింగం శ్రీనివాస్ మూర్తి ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించారు. అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీను బాబు, దివేష్ రాజు,సంపంగి శ్రీనివాస్ రావు తో పాటు అర్చక పరివారం, వేద పండితులు అధ్యాపకులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని స్వామిని దర్శించి సేవించుకున్నారు. ఇక ఒడిస్సా కు చెందిన దాసుడు మూడో తరం వారసుడు శ్రీ మన్ సింహాద్రి నాధుడు ను దర్శించు కున్నారు.

## అరకు ఎంపీ స్థానంపై బిజెపి ప్రత్యేక శ్రద్ధ..!

**మొదటిపేజీ తరువాయి**

ఎంపిక చేసుకొని గెలిపించుకోవాలన్న పట్టుదలతో పార్టీ ఐ కమాన్ ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. ఇప్పటికే దేశంలో అత్యంత గౌరవప్రదమైన ఉన్నతమైన భారత రాష్ట్రపతి పదవిని గిరిజన మహిళ ద్రౌపది ముర్ముకు కట్టబెట్టి గిరిజన పట్ల పార్టీ మమకారాన్ని మోదీ సర్కారు చాటిన విషయం అందరికీ తెలిసిందే. అదే క్రమంలో ఉన్న ఒక్క ఎస్టీ సీటు బిజెపి తీసుకుని గెలిపించుకోవాలన్న ఆలోచనకు వచ్చి మరో మారు ఆయా వర్గాల పట్ల మమకారాన్ని చాటుకోవాలని చూస్తోంది.అరకు పార్లమెంట్ పరిధిలో నాలుగు జిల్లాలకు చెందిన ఏడు నియోజకవర్గాలు ఉండగా అందులో ఆరు ఎస్టీ స్థానాలు ఒకటి ఎస్సీ స్థానంగా ఉన్నాయి. దేశంలోనే భౌగోళికంగా అతిపెద్ద నియోజకవర్గంగా అరకు గుర్తింపు పొందింది. పార్లమెంట్ పరిధిలో దాదాపుగా 14.5 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. అంతటి ప్రాధాన్యత చాటుకున్న అరకు సీటును ఈసారి కైవసం చేసుకుని బిజెపి తన ప్రత్యేకతను చాటుకోవాలన్న కృత నిశ్చయంతో ఉండటం ఎంపీగా బిజెపి పార్టీ నుండి పోటీ చేస్తున్న కొత్తపల్లి గీతకు అనుకూలించే అంశంగా మారనుంది. మరింత ముఖ్యంగా అభ్యర్థి గెలుపు కోసం ఐక్యమాండ్ ప్రత్యేక కార్యాచరణ సైతం రూపొందిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. నియోజకవర్గ ఏర్పాటు 2008 తర్వాత పార్లమెంట్ పరిధిలోని రంపచోడవరం పాడేరు అరకు వ్యాలీ సాలూరు పార్వతీపురం కురుపాం పాలకొండ నియోజకవర్గం నుండి ఒకటి రెండు దగ్గర్లో తప్ప ఎక్కడ కూటమిలోని పార్టీలు గెలిచిన సందర్భాలు లేవు. ప్రతికూల రాజకీయ పరిస్థితులు ఉన్న ఎంపీ స్థానాన్ని ఈసారి ఎలా అయినా ప్రజల మనసు గెలుచుకుని కోటలో బాగా వేయాలన్న కృతనిచ్చేయంతో కూటమి నేతలు ఉండటం గీత తలరాత మరో మారు మార్చే అవకాశాలను పెంచుతున్నాయి అనడంలో సందేహం లేదు. ఎంపీ పరిధిలో కొండ దొర జాతపు సవర బోయ వాల్మీకులు అత్యధికంగా ఉండగా అసెంబ్లీ స్థానాలకు వ్యూహాత్మకంగా ఆయా సామాజిక వర్గాలకు చెందిన గెలుపు గుర్రాలను కూటమి పార్టీల నుండి బరిలో నిలపడం గమనార్హం. అయితే ఓట్ల బదలాయింపు పైనే ప్రస్తుతం దృష్టి సారించాల్సి ఉంది. పోలింగ్ నాట బ్యాలెట్ నందు గుర్తులు మారడంతో గిరిజన గ్రామాల్లో ఓటర్లు అత్యధిక శాతం మంది ఎలా అవగాహన కలిగి ముందుకు వెళ్తారో చూడాల్సి ఉంది. ఓట్ల బదలాయింపే ప్రధాన సవాల్ గా ఓటమి అభ్యర్థికి మారనుంది. ఏది ఏమైనా కొత్తపల్లి గీత గతంలో ఎంపీగా చేసిన అనుభవం వివిధ నియోజకవర్గం ఉన్న పరిచయాలు, బిజెపి ఐ కమాన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పొత్తు పార్టీ నాయకత్వాలకు చేసిన దిశా నిర్దేశం ఏ మేరకు ఫలించి ఆశించిన ఫలితాన్ని అందిస్తాయో వేచి చూడాల్సిందే.

## కలెక్టరు కార్యాలయంలోఎన్నికల గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు

అనకాపల్లి, మార్చి 28, మేజర్ న్యూస్:జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో రాష్ట్రఎన్నికల సంఘం ఆదేశాలననుసరించి జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా వ్యయ నిర్దారణ నోడల్ అధికారి, గ్రీవెన్స్ కమిటీ కన్వీనర్ లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ కమిటీ ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి టీమ్ ల వారిచే సీజ్ చేయబడిన ఏ పార్టీకి చెందని ప్రజలు తమ అవసర నిమిత్తం తీసుకు వెళు న్న నగదు, వస్తువులు, తగిన ఆధారాలతో ఎఫ్.ఐ.ఆర్. నమోదు కాబడని కేసులు మాత్రమే ఈ కమిటీ విచారణ చేస్తుందని చెప్పారు. కనుక ప్రజలు ఈ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుని తమ అవసర నిమిత్తం ముఖ్యమైన వాటినే తీసుకువెళ్లాలని తెలిపారు. పట్టుబడిన సొమ్ము, వస్తువుల పై తగిన ఆధారాలు చూపించి టీమ్ ల వారిచే స్టేట్ మెంట్ చేయించు కోవాలన్నారు. పిదప జిల్లా గ్రీవెన్స్ కమిటీని సంప్రదించాలని తెలియ జేశారు. పై విషయాన్ని ప్రజలందరూ గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా వ్యయ నిర్దారణ నోడల్ అధికారి, గ్రీవెన్స్ కమిటీ కన్వీనర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ (ఫోన్ నం.92901 29847) తెలిపారు.

# విశాఖ నాలుగుదిక్కుల్లో..

**మొదటిపేజీ తరువాయి**

ఆయా నియోజకవర్గాలను చేజిక్కించుకుంటుందా? అనే అంశంపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. గత ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ స్వీప్ చేసినా... విశాఖలో వున్న తూర్పు, పశ్చిమ, దక్షిణం, ఉత్తర అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ విజయం సాధించింది. అర్బన్ ఓటర్లు టీడీపీ వైపు వున్నారనేది అప్పట్లో స్పష్టమైంది. ఈ సారి జరిగే ఎన్నికల్లో మాత్రం భిన్నమైన ఫలితాలొస్తాయనే వాదన వినిపిస్తోంది. కనీసం ఒక్క నియోజకవర్గాన్ని వైసీపీ చేజిక్కించుకున్నా.. భిన్నమైన ఫలితాలు వచ్చినట్లేనని రాజకీయ విశ్లేషకులు వివరిస్తున్నారు. విశాఖ తూర్పు, పశ్చిమ, దక్షిణం, ఉత్తర అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇప్పటికే వైసీపీతో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఆయా ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించాయి. అధికార పార్టీ వైసీపీ తూర్పుకు ఎంవీవీ సత్యనారాయణను, పశ్చిమకు ఆడారి ఆనంద్, దక్షిణంకు వాసుపల్లి గణేష్‌కుమార్‌ను, ఉత్తరంనకు కెకె రాజును బరిలోకి దించగా, టీడీపీ, జనసేన, బీజేపీలు పొత్తులో భాగంగా టీడీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థిగా వెలగపూడి రామకృష్ణబాబు, పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థిగా పీవీజీఆర్ నాయుడు(గణబాబు)ను, దక్షిణం నుంచి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా సిహెచ్ వంశీకృష్ణను, ఉత్తరం నుంచి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్‌రాజును ఎన్నికల బరిలోకి దింపింది. గత ఎన్నికల్లో విజయం సాధించిన వారిలో ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలే ఆయా నియోజకవర్గాల్లో ఈ ఎన్నికల్లో కూడా చేస్తున్నారు. అయితే.. గత ఎన్నికల్లో దక్షిణంలో టీడీపీ నుంచి విజయం సాధించిన వాసుపల్లి గణేష్‌కుమార్ ఈ సారి జరగనున్న ఎన్నికల్లో వైసీపీ తరపున బరిలో నిలవగా.. వెలగపూడి రామకృష్ణ బాబు, పీవీజీఆర్ నాయుడు(గణబాబు)లు మాత్రం అదే టీడీపీ నుంచి అసెంబ్లీకి పోటీచేస్తున్నారు. అయితే... పట్టణ ఓటర్లు ఈ నాలుగు దిక్కులైన విశాఖ తూర్పు, పశ్చిమ, దక్షిణం, ఉత్తరంలో ఎవరికి పట్టం కడతారనే అంశంపై నగరంలో చర్చ జరుగుతోంది. గత సంప్రదాయం ప్రకారంగా కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తారా? లేదా వైసీపీ తరపున పోటీచేస్తున్న నలుగురు అభ్యర్థులను గెలిపిస్తారా? అనేది తెలియాల్సి వుంది. ఈ నాలుగు నియోజకవర్గాల్లో కనీసం రెండు లేదా మూడు నియోజకవర్గాల్లో పాగా వేస్తామంటూ వైసీపీ నాయకులు చెబుతుండగా.. గతం మాదిరిగా నాలుగు స్థానాల్లోనూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులే విజయ సాధిస్తారని ఆయా నేతలు వివరిస్తున్నారు.

# ఎలాంటి ప్రచారానికైనా అనుమతి తప్పనిసరి

**మొదటిపేజీ తరువాయి**

అధికారుల నుంచి తప్పకుండా ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లోగా ఏకగవాక్ష విధానం ద్వారా అనుమతులు ఇస్తామని, వివరాలన్నీ సక్రమంగా ఉంటే 24 గంటల్లో కూడా అనుమతులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. సువిధ యాప్ లో లేదా ప్రత్యక్షంగా పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్సులో ఏర్పాటు చేసిన సింగిల్ విండో విభాగంలో, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఆయా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో పార్టీల ప్రతినిధులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అన్ని రకాల అంశాలకు ఒకేసారి దరఖాస్తు చేసుకొంటే అనుమతుల జారీ ప్రక్రియ సులవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయిల్లో ఇచ్చే అనుమతులకు సంబంధించిన నిబంధనల గురించి ప్రతినిధులకు వివరించారు.

ఏప్రిల్ 14వ తేదీ వరకు ఓటు నమోదుకు, బదిలీకి అవకాశం

2024, ఏప్రిల్ 14వ తేదీ వరకు కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు ఫారం–6 సమర్పించవచ్చని సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ సూచించారు. అలాగే ఫారం –8 కేవలం ఓటు బదిలీ నిమిత్తం సమర్పించుకోవచ్చని స్పష్టం చేశారు. 2024, మార్చి 16 ముందు తేదీ నాటికి వచ్చిన అన్ని రకాల దరఖాస్తులను పరిశీలించి తగిన చర్యలు చేపట్టామని చెప్పారు. అన్ని రకాల చేర్పులు, మార్పులు చేశాక 27.03.2024 తేదీ నాటికి జిల్లాలో ఓటర్ల సంఖ్య 19,80,194గా నమోదైందని వివరించారు. ఇప్పటి వరకు 4,67,049 ఎపిక్ కార్డులు పోస్టల్ ద్వారా ఓటర్లకు అందజేశామని చెప్పారు. కొత్తగా వచ్చే దరఖాస్తుల పరిశీలనలో భాగంగా బీఎల్వో క్షేత్రస్థాయిలో ఓటరు వద్దకు వెళ్లి సెల్ఫీ పెట్టాల్సి ఉంటున్నారు.

నియమావళి అమలుకు 89 బృందాలు

జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్ట అమలుకు 89 బృందాలు పని చేస్తున్నాయని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో వివిధ రకాల ఘటనల్లో 15 ఎఫ్.ఐ.ఆర్.లు నమోదు చేశామని చెప్పారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి 26 ఫిర్యాదులు నమోదు కాగా 25 ఫిర్యాదులను పరిష్కరించామని వెల్లడించారు. సి.విజిల్ యాప్ ద్వారా 173 ఫిర్యాదులు నమోదు కాగా ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన 130కి నిర్ణీత కాలంలో పరిష్కారం చూపామని పేర్కొన్నారు. 100 నిమిషాల్లో 107 ఫిర్యాదులను పరిష్కరించటం ద్వారా ప్రవర్తనా నియమావళి అమలుకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటి వరకు రూ.53 లక్షల వరకు నగదును సీజ్ చేసినట్లు వివరించారు. అలాగే ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా వ్యవహరించిన వాలంటీర్లపై కేసులు నమోదు చేశామని, చర్యలు తీసుకున్నామని చెప్పారు. వాలంటీర్లు ఎట్టిపరిస్థితుల్లోనూ ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనకూడదని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

మార్చి 31న పోలింగ్ బూత్ అవేర్నెస్ కార్యక్రమం

ఇప్పటికే వివిధ కార్యక్రమాల ద్వారా ఓటర్లకు పలు అంశాలపై అవగాహన కల్పించామని ఈ నెల 31వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్ ల పరిధిలో పోలింగ్ బూత్ అవేర్నెస్ కార్యక్రమం చేపట్టనున్నట్లు కలెక్టర్ చెప్పారు. తద్వారా ఓటర్లకు వారి పోలింగ్ బూత్, ఇతర వివరాలను బీఎల్వోల ద్వారా తెలియజేస్తామని వివరించారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు

# మంచికి చోటు ఇవ్వండి.. జరిగిన మేలుకు ఓటెయ్యండి

నరసన్నపేట మార్చి 28(మేజర్ న్యూస్ ):జగనన్న ప్రభుత్వంలో మేలు పొందిన ప్రతి ఒక్కరూ ఎప్పుడు ఎన్నికలు వస్తాయా ఎప్పుడు ఫ్యాను గుర్తుపై ఓటు వేస్తామా మళ్లీ జగనన్నను గెలిపించుకుందామా అనే భావనలో ఉన్నారని మాజీ డిప్యూటీ సీఎం జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సిట్టింగ్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్ పేర్కొన్నారు. నరసన్నపేట మండలం కామేశ్వరి పేట , కొల్లవానిపేట, జల్లువానిపేట, కొత్త పోలవలస గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చంద్రబాబు మాయ మాటలు రాష్ట్రంలో ప్రజలు ఎవరూ నమ్మడం లేదని... మరోసారి మోసపోవడానికి ప్రజలు సిద్దంగా లేరని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల వారు జగన్ ప్రభుత్వంలో మేలు పొందరని.. మళ్లీ జగన్ ప్రభుత్వానికి.. మద్దతు పలకడానికి, ఓటు వేయడానికి సిద్దంగా ఉన్నారని స్పష్టం చేశారు. విజ్ఞులైన ప్రజలందరూ ఏ మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పేదల ప్రభుత్వాన్ని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్ జడ్పిటిసి చింతు రామారావు పిఏసిఎస్ అధ్యక్షులు పొన్నాన దాలినాయుడు, పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న, మండల పార్టీ అధ్యక్షులు లుకలాపు రవి, మహిళా అధ్యక్షురాలు పుట్టా ఆదిలక్ష్మి, సర్పంచ్ వాకముళ్ళు చక్రధర్, మండల యువజన విభాగం అధ్యక్షుడు పాగోటి గోవిందరావు, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్, అటవీశాఖ డైరెక్టర్ బొబ్బాది ఈశ్వరరావు, కనపల అరవింద్ తోట భార్గవ్ చింతల వెంకటరమణ, జెసిఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు మండల పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తేదేపా మండల మాజీ ఉపాధ్యక్షులు ఇసా కామేశ్వరరావు వైకాపాలో చేరిక.

నరసన్నపేట మండలం తెలుగు దేశం పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షులు, లుకలాం నీటి సంఘం మాజీ అధ్యక్షుడు , కామేశ్వరపేట గ్రామం తెలుగు దేశం పార్టీ నాయకులు ఇసా కామేశ్వరరావు బుధవారం సాయంత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు .లి మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు, లినరసన్నపేట సిట్టింగ్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకిలి సాదర పూర్వంగా ఆహ్వానించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ పాలనకు ఆకర్షితులై వైసీపీలో చేరినట్లు ఆయన స్పష్టం చేశారు. కామేశ్వరపేట గ్రామంలో జరిగినటువంటి ఎన్నికల ప్రచారంలో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ తోపాటు ఇసా కామేశ్వరరావు పాల్గొన్నారు.

# పిఓగా విధి నిర్వహణ గొప్ప అవకాశం

**మొదటిపేజీ తరువాయి**

సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రాజాం, చీపురుపల్లి లో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు అయా నియోజకవర్గ కేంద్రాల్లో గురువారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ, ఈవీఎంల పనితీరు, పివోలు, ఏపివోల విధులు, బాధ్యతలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల కమిషన్ రూపొందించిన వీడియోను ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమాలను కలెక్టర్ నాగలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో పిఓల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. పోలింగ్ రోజున, సంబంధిత పోలింగ్ బూత్ లో పివో దే పూర్తి అధికరమని చెప్పారు. అందరి విధులపైనా పిఓలకు అవగాహన ఉండాలని సూచించారు. రీ పోలింగ్ కు ఎక్కడా అవకాశం ఇవ్వకూడదని, ఎట్టి పరిస్థితి లోనూ తప్పులు, పొరపాట్లు జరగకూడదని స్పష్టం చేశారు. ఉదయం నుంచే వీలైనంత వరకు వేగంగా పోలింగ్ ప్రక్రియ జరపాలని సూచించారు. పీఓలు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఖచ్చితంగా అమలుచేయాలని ఆదేశించారు. తమ వ్యక్తిగత అభిప్రాయాలను, అభిమానాన్ని ఎక్కడా ప్రదర్శించకూడదని స్పష్టం చేశారు. జిల్లాలోని 360 సున్నిత పోలింగ్ కేంద్రాల్లో మరింత అప్రమత్తంగా విధులను నిర్వహించాలన్నారు. ప్రతిచోటా పోలింగ్ కి 90 నిమిషాల ముందే తప్పనిసరిగా మాక్ పోల్ నిర్వహించాలని చెప్పారు. మాక్ పోల్ అనంతరం ఈవిఎంలు డిలీట్ చేయాలని, వివి ప్యాట్లు ఖాళీ చేసి సీల్ చేయాలని సూచించారు. పోలింగ్ ఏజెంట్లుగా వాలంటీర్లు ఉండకూడదని స్పష్టం చేశారు. హ్యాండ్ బుక్, చేయాల్సిన, చేయకూడని జాబితా, చెక్ లిస్ట్ లను తమతో పాటు ఉంచుకోవాలన్నారు. ముందు రోజు రాత్రే తప్పనిసరిగా పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని, ఉదయం 5.30 కే మాక్ పోల్ జరుగుతుంది కాబట్టి, ముందురోజు రాత్రే బూత్ లో ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. అందరికీ మొత్తం మూడు విడతల్లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. పిఓ లు ఫారం 17 సి, పిఓ డైరీ, పిఓ రిపోర్ట్, పిఓ డిక్లరేషన్ లను తప్పులు లేకుండా, ఖచ్చితమైన వివరాలతో నింపాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమాల్లో అసిస్టెంట్ కలెక్టర్ సహాదిత్ వెంకట త్రివినాగ్, అర్వోలు జోసెఫ్, బి. శాంతి, తహశీల్దార్లు, మాస్టర్ ట్రైనర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# 65 వార్డులో అడుగడుగునా అక్రమ నిర్మాలే..



గాజువాక, మేజర్ న్యూస్ జీవీఎంసీ 65వ వార్డులో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఇటీవల కాలంలో ఈ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది అనడంలో ఏటువంటి అతిశయోక్తి లేదు. అందుకు నిదర్శనం ఈ అక్రమ నిర్మాణం. వార్డు పరిధిమార్వెల్ స్కూల్ కు ఎదురుగా ప్రధాన రహదారికి ఆనుకుని అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మూడంతస్తుల భవనం నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. సచివాలయం కు కూత వేటు దూరంలో పబ్లిక్ గా యధావిధిగా ఇంత జరుగుతున్నా సచివాలయం, జీ వీ ఎం సీ అధికారులు ఎవరు ఇటువైపు కన్నెత్తి కూడా చూడకుండా "మామూలుగా " వ్యవహరిస్తున్నారు. లక్షల రూపాయల ప్రభుత్వ సొమ్ము కు గండి పడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.వార్డులో ఇటువంటి అక్రమ నిర్మాణాలకు, ప్రభుత్వ స్థలాల కబ్జాలకు కార్పొరేటర్ కొమ్ము కాస్తున్నాడు అన్న ఆరోపణలున్నాయి. ఈ వార్డులోని హౌస్ కమిటీ భూములు ఎక్కువగా ఉండటం వల్ల నిర్మాణాలకు అనుమతులు రాకపోయినా కార్పొరేటర్ అనుమతులు ఉంటే చాలు ఈ ఒక్క విషయంతో కార్పొరేటర్ తనదైన శైలిలో చక్రం తిప్పుతున్నారు. జోన్ -6 టౌన్ ప్లానింగ్ అధికారులకు సచివాలయం సిబ్బందికి 65వ వార్డు అంటే ఎనలేని ప్రేమ. అడుగు అడుగుకి అక్రమా నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకోక పోవడం పై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బహిరంగంగా అక్రమా నిర్మాణదారుడు, స్థలాల ఆక్రణ దారులు నోటి అంట , వస్తున్న స్లోగన్ " నేను కార్పొరేటర్ ని కలిసాను" అని వినిపిస్తుంది. ఈ స్లోగన్ కు అర్థమేమిటో అధికారులే చెప్పాలి..? ఎన్నికల కూడా అమలులో ఉండటంతో ఈ అక్రమ నిర్మాణాలకు హద్దు అదుపు లేకుండా పోయింది. ఈ వార్డుపై వస్తున్న ఆరోపణల పై జీవీఎంసీ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తే మరిన్ని విషయాలు వస్తాయని ఈ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు

# ప్రతి అంశంపై క్షుణ్ణంగా శిక్షణ ఇవ్వండి

## మాస్టర్ ట్రైనీలకు కలెక్టర్ హితబోధ



పాడేరు, మార్చ్ 28,మేజర్ న్యూస్ :రానున్న ఎన్నికలకు కేటాయించిన ఎన్నికల సిబ్బందికి ప్రతి అంశంపైనా క్షుణ్ణంగా శిక్షణ ఇవ్వాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత మాస్టర్ ట్రైనీలకు హితబోధ చేసారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనీలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, మనకి అన్నీ తెలుసుననే భావం ఎవ్వరికీ ఉండకూడదని, ప్రతి చిన్న విషయాన్ని సీరియస్ గా తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ నుండి వచ్చే సూచనలు, నిభందనలు, మార్పులు, చేర్పులు గమనిస్తూ వాటిని పరిగణన లోకి తీసుకోవాలని, శిక్షణలు ఎప్పటికప్పుడు నవీకరణకు తోడ్పడతాయని తెలిపారు. సమాచారం చేరవేయట0లో అలసత్వం, జాప్యం ఉండరాదన్నారు. అదేవిధంగా భయాందోళనలకు గురి కాకూడదని, సూచించారు. ఇవిఎం ల వినియోగంలో చిన్న పొరపాటు కూడా జరగరాదని, పొరపాటులు జరిగే అవకాశాలను, వాటిని సరిదిద్దుకునే అంశాలను ఎన్నికల సిబ్బందికి అర్థం అయ్యే రీతిలో తగు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి చిన్న విషయం అట్టడుగు క్షేత్ర స్థాయి సిబ్బంది వరకు చేరే విధంగా శిక్షణ ఉండాలన్నారు. ఓటింగ్ పూర్తైన తరువాత నాలుగు రకాల సీల్స్ వేయాలని, ఓటింగ్ లో పాల్గొన్న ఓటర్ల సంఖ్య మెషిన్ మీద చూపించిన నంబరు, పిఒ డైరీలో నంబర్, ఓటింగ్ స్లిప్పులు తదితర ఐదు రకాల నంబర్లు ఒకేలా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో పాడేరు, అరకు అసెంబ్లీ నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు భావన వశిష్ట్, వి. అభిషేక్, డిఆర్ఓ బి. పద్మావతి, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనీలు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధికి విద్యార్థులే పునాదులు

## గిరిపుత్రులు ఐ ఎ ఎస్, ఐపిఎస్ సాధించాలి

## ఐటిడిఏ పిఓ వి. అభిషేక్



పాడేరు , మార్చి 28,మేజర్ న్యూస్ :సమాజ అభివృద్ధికి విద్యార్థులే పునాదులని సమగ్రగిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ స్పష్టం చేసారు. నవంబరు నెల నుండి పది పరీక్షలకు వరకు గుత్తులపుట్టు, దిగు మోదాపుట్టు ఆశ్రమ పాఠశాలలో 42 మంది గిరిజన బాల బాలికలకు ప్రత్యేక బోధన అందించారు. ఈనెల 27 వ తేదీతో పది పరీక్షలు ముగియడం తో పదిలో పదికి పది మార్కులలు సాధించాలనే లక్ష్యంతో బోధన అందించిన విద్యార్థులతో గురువారం గుత్తుల పుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 7వ తేదీన కాలేజీ ఆఫ్ ఎక్సెన్స్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని మంచి ర్యాంకులు సాధించి విశాఖ పట్నం, పార్వతీపురం కాలేజీ ఆఫ్ ఎక్స్ లెన్సో ప్రవేశం పొందాలని చెప్పారు. విద్యార్థులు బాగా చదువుకుంటే తలిదండ్రులకు పుట్టిన ప్రాంతాలకు మంచి పేరొస్తుందన్నారు. అమ్మ,నాన్నలకు, ఉపాధ్యాయులకు గౌరవం పెరుగుతోందని చెప్పారు. గిరిజన ప్రాంతం మారాలంటే విద్యార్థుల ఆలోచనా విధానంలో మార్పురావాలని చెప్పారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలకు పాడేరు విద్యార్థులు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అవార్డులను, నగదు బహుమతులతో ప్రోత్సహిస్తామని చెప్పారు. ప్రతీ విద్యార్థి ఉన్నతంగా చదువుకుని ఐ ఎ ఎస్, ఐపిఎస్, గ్రూప్ -1అధికారులుగా ఎదగాలని పేర్కొన్నారు. గత సంవత్సరంగిరిపుత్రులకు అందించిన సివిల్స్ కోచింగ్ ముంచింగ్పుట్టు కు చెందిన విద్యార్ది డి ఎస్పీ మరొకరు లే సెక్రటరీ వంటి గ్రూప్ -1 ఉద్యోగాలను సాధించారని గుర్తు చేసారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది సివిల్ శిక్షణ అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల ?, సహాయ గిరిజన సంక్షేమాధికారిణి ఎల్. రజని, ప్రధానోపాధ్యాయులు సింహాచలం, గంగా భవాని, మంజులు, రీమలి జాన్, డిప్యూటీ వార్డెన్ శ్రీనివాస పడాల్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో మద్యం, మాదక ద్రవ్యాల పై కట్టుదిట్టమైన చర్యలు

## -జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి



**అనకాపల్లి, మార్చి 28,మేజర్ న్యూస్**

జిల్లాలో మద్యం, మాదక ద్రవ్యాల సరఫరా పై కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. గురువారం తాడేపల్లి నుండి ఈ విషయమై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. అనకాపల్లి నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నజిల్లా కలెక్టరు మాట్లాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాల రవాణాను పూర్తిగా అరికట్టేందుకు జిల్లాలో తాటిపర్తి, ఎ.ఎల్.పురం, కోనాం, గొలుగొండల వద్ద నాలుగు చెక్ పోస్టను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసు ఎక్సైజ్ శాఖల అధికారులు నిరంతం నిఘా వుంటుందన్నారు. పోలీసు సూపరింటెండెంట్ కె.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ మదకద్రవ్యాల ఉత్పత్తి, నివారణకు పోలీసు ఎక్సైజ్ శాఖల అధికార్లు ప్రణాళికాయుతంచా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రోడ్డు మార్గాలనే కాకుండా నడక మార్గాలలో కూడా నిఘా పెట్రోలింగ్ . అంతకు ముందువీడియో కాన్ఫరెన్స్ లో ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అక్రమ మద్యం,గంజాయి సాగు,ఇతర మత్తు పదార్థాల రవాణా,విక్రయ దారులపై ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి ఎక్సైజ్, స్పెషల్ ఎన్ఫోర్సుమెంట్ బ్యూరో,పోలీస్ శాఖల అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో అనకాపల్లి నుండి అడిషనల్ ఎస్పీ బి.విజయభాస్కర్, ఎక్సైజ్ శాఖ అధికార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భీమిలి శ్రీ నూకాలమ్మ అమ్మవారి చాటింపు



భీమునిపట్నం, మార్చి 28, మేజర్ న్యూస్ : భీమిలి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి చాటింపు బుధవారం ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి తర్వాత అమ్మవారి ప్రతి రూపం గరగ ను పురవీధుల్లో పులి వేషాలు, దాసుల్లు, స్వామీ గరిడీలు లతో ఊరేగింపుగా చేసి, ఇటీవల పునర్నిర్మాణం చేసిన పదురుపట్టి లో కొలివించారు. అమ్మవారి పండుగ తేదీ 07.04.2024 నుండి 10.04.2024 వరకు జరుగును. ఈ కార్యక్రమం లో ఆలయ ఇ. ఓ. మురళీమోహన్, ఆలయ పూజారి చౌదరి రాజు, శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీ-2024 అధ్యక్షులు గిడుతూరి శ్రీనివాసరావు, కార్యదర్శి పి. రాజు, కోశాధికారి నాగోతి నరసింగరావు, కార్య నిర్వాహ కార్యదర్శులు అప్పికొండ బాలకృష్ణ, నాగిరెడ్డి స్వామి, పుర ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టిడిపిలో చేరిక



దేవరాపల్లి, మార్చి 28 మేజర్ న్యూస్ : మండలంలోని వైసీపీ పార్టీకి చెందిన ఏ.కొత్తపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ పెద్దాడ నూకరాజు వైసీపీ పార్టీని వీడి మాడుగుల నియోజకవర్గం తెదేపా, జనసేన, భాజపా పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పైలా ప్రసాదరావు సమక్షంలో గురువారం నూకరాజు పసుపు కండువా వేసుకొని టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ పెద్దాడ వెంకటరమణ సమక్షంలో పార్టీలో చేరినట్లు ఆయన వెల్లడించారు.

17 సూర్య
శ్రీకాకుళం

# ఎమ్మెల్యే తనయుడు రెడ్డి శ్రావణ్ గుడ్ మోర్నింగ్ మెట్టూరు

**కొత్తూరు, మార్చి 28, మేజర్‌న్యూస్:** హలో గుడ్ మోర్నింగ్ మెట్టూరు. ఈగుడ్ మోర్నింగ్ చెప్పింది ఎవరో కాదు. పాతపట్నం ఎమ్మెల్యే తనయుడు రెడ్డి శ్రావణ్ తల్లి విజయానికి చేపట్టిన గుడ్ మోర్నింగ్ కార్యక్రమం. గురువారం ఉదయం మెట్టూరు బిట్ 1,2 పంచాయితీ ల్లో గుడ్ మోర్నింగ్ మెట్టూరు కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలు లేవగానే తమ పనులు వెళ్లే వారిని కలసి వైసీపీ కి ఓటు వేసి తన తల్లిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఈ గుడ్ మోర్నింగ్ కార్యక్రమం చేపట్టారు. గ్రామాల్లో ఉదయం లేవగానే ప్రజలు వివిధ పనుల కోసం వెళ్ళేవారిని కలసి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పనుల గూర్చి ఎమ్మెల్యే తనయుడు వివిధ గ్రామాల్లో వివిరించారు. ప్రజల వైసీపీ ని గెలిపిస్త మరికొన్ని సంక్షేమం పథకాలు అమలు చేయడం జరుగు తుందని శ్రావణ్ అన్నారు. చిరువ్యాపారులు, పండ్లు వ్యాపారులు, పొలం పనులకు వెళ్లే వారిని కలిసి వైసీపీ కి ఓటువేసి శాంతి గారిని శాసనసభ కు పంపించాలని విజ్ఞప్తి



చేశారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, మెట్టూరు బిట్ 2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, మెట్టూరు సర్పంచ్ ప్రతినిధి మొజ్జాడ చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి గెలిపించండి

# మరోసారి పదవి అక్కర్లేదు

**- నాకొడుకు డాక్టర్ చదువుతున్నాడు, వారసత్వం వద్దు**
**- కాపు కులం పేరుతో రెచ్చగొడితే నేను కాపోడినే**



**కొత్తూరు, మార్చి 28, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం నుంచి ఒక్కసారి గెలిపించండి , మరోసారి ఈ పదవి అక్కర్లేదని పాతపట్నం దేశం అభ్యర్థి మామిడి గోవిందరావు అన్నారు. గురువారం పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో టిడిపి, జనసేన బీజేపీ పార్టీల తో శ్రీనివాస కల్యాణ మంటపం లో సమన్వయం సమావేశం ఏర్పాటు చేశారు. తన కుమారుడు వైద్య విద్య చదువుతున్నాడని, ఈ ఒక్క సారి అవకాశం నియోజకవర్గం ప్రజలు ఇస్తే వెనుక బడి ఉన్న నియోజకవర్గం లో అభివృద్ధి ఏమిటో చూపిస్తానని మామిడి అన్నారు. వారసత్వ రాజకీయాలకు తాను దూరంగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. వలసలు, వారసత్వం అరికట్టేందుకు ఒక్క సారి అవకాశం ఇవ్వాలని కోరా రు. తన తర్వాత ఎవరైనా ఎమ్మెల్యే గా నిలబడితే వారికి మద్దత్తు ఇస్తానని అన్నారు. చంద్రబాబు కొత్తూరు పర్యటన లో భాగంగా హిరమండలం లో పోష్టర్లు అంటిస్తుండగా దౌర్జన్యంతో నాకారు అద్దాలు ధ్వంసం చేసి గలబా చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. జనసేన ఇంచార్జి గేదెల ఇంచార్జి గేదెల చైతన్య మాట్లాడుతూ ప్రతిఒక్కరు యన్ డిఏ కూటమి ఎంపిక చేసిన అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు. వెనుక బడి ఉన్న నియోజ కవర్గం అభివృద్ధి ని దృష్టి లో పెట్టుకొని ప్రతిఒక్కరు పనిచేయాలని కోరారు. బీజేపీ ఇంచార్జి శరత్ కుమార్ మాట్లాడుతూ యన్ డి ఏ కూటమి యంజి ఆర్‌ను ఎన్నుకోవడం ఆనందదాయకమని అన్నారు. యన్ డి ఏ కూటమి ఆధ్వర్యంలో నియోజకవర్గం కేంద్రంలో నిర్వహించిన భారీ ర్యాలీ లో ఐదు మండలాలకు చెందిన కార్యకర్తలు, నేతలు అభిమానులు పాల్గొన్నారు.

# కన్వర్జెన్సీ పనులుపై దృష్టి సారించాలి

**- పెండింగ్ పనులు లేకుండా చూడాలి**
**- జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ ఆదేశం**

**శ్రీకాకుళం, మార్చి 28, మేజర్‌న్యూస్:** కన్వర్జెన్సీ పనులు పై పిఓ, ఎపిఓలు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్.ఆర్.ఈ.జి.యస్. పై ఎంపిడిఓలు, పిఓలు, ఎపిఓలతో గురువారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న పనులపై మరింత దృష్టి సారించాలని ఆదేశించారు. ఒక్కొక్క ఎపిడి పరిధిలో ఏ ఏ పనులు చేస్తున్నది ఆయన అడుగగా ఫాంపాండ్స్, డీసిల్టింగ్, ట్రెంచెస్, తదితర పనులు చేపడుతున్నట్లు ఎపిడిలు కలెక్టర్ కు వివరించారు. మండలాల్లో నిర్ణయించిన లక్ష్యాలు, గ్రామ పంచాయితీల లక్ష్యం తదితర వాటిని అడిగి తెలుసుకున్నారు. ఎంపిడిఓలు హౌసింగ్ ఎఈలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. మండలాల వారీగా ఆయన సమీక్షించారు. కనీస పని దినాలు పై దృష్టి సారించాలని తెలిపారు. పనులు చేస్తున్న సమయంలో కార్మికులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఇస్తున్నారా లేదా, షెడ్స్ ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రథమ చికిత్స తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఎస్ ఫ్యాకెట్లు ఇచ్చేందుకు ఆషా వర్కర్లు వస్తున్నార లేదా, తాగునీటి సరఫరా పై దృష్టి సారించాలని ఆదేశించారు. ఎండ తీవ్రతకు సీరియస్ సమస్యలు ఏమైనా తలెత్తిన వెంటనే పిడికి తెలియజేయాలన్నారు. అన్ని ఫెసిలిటీస్ కల్పిస్తున్నట్లు ఫోటోలు తెప్పించాలని




ఎపిడిఓలను ఆదేశించారు. మొక్కలు పంపిణీ పై ఆయన మాట్లాడుతూ ఏ ఏ మొక్కలు పంపిణీ చేస్తారని అడుగగా జీడి కొబ్బరి పంపిణీ చేస్తున్నట్లు ఎపిడి కలెక్టర్ కు వివరించారు. ప్లాంటేషన్ తక్కువగా ఉందని, ప్లాంటేషన్ పెంచాలన్నారు. మొక్కల సంరక్షణ పై దృష్టి సారించాలని చెప్పారు. వేతనాలు ఎంత వరకు ఇచ్చారో అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నియమావళి ఉన్నందు వలన ఎన్.ఆర్.ఈ.జి.యస్. విధులు జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. వచ్చే సమావేశం నాటికి ఇప్పటి వరకు ప్రారంభించని పనులు అన్ని పనులు ప్రారంభించాలని ఆదేశించారు. వేతనాలు అందజేయడంలో శత శాతం సాదించాలన్నారు. ఎక్కువ పని దినాలు కల్పించాలని చెప్పారు. డ్వామా పీడీ చిట్టిరాజు ఎన్.ఆర్.ఈ.జి.యస్. పనులు పై వివరించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డ్వామా పీడీ చిట్టిరాజు, ఆయా మండలాల నుండి ఎంపిడిఓలు, పిఓలు, ఎపిడిలు, టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# చీకటి పాలన నుండి విముక్తి పొందుదాం

**మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, మార్చి 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గం పోలాకి మండలం, కొత్తరేవు పంచాయితీలో, జోగం పేట, కొత్తరేవు, సొండిపేట, కంబాలవానిపేట, అక్కువరం, కోవిరిపేట, పరపతివాని పేట గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించి రాష్టంలో జరుగుతున్న అవినీతి పాలనను, దోపిడీలు దౌర్జన్యాలను,దృష్టిలో పెట్టుకొని సాగుతున్న పాలనను రాష్టం నుండి తరిమికొట్టి, చీకటి పాలనను అంతం చెయ్యాలి అని ప్రజలకుపిలుపునిస్తూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రజలు అందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేశి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని అభ్యర్థించిన ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి మండల టీడీపీ –బీజేపీ –జనసేన నాయకులు, కార్యకర్తలు.

# రాష్ట్రం అధోగతి పాలయ్యింది

**- రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చేశారు**
**- నియోజకవర్గంలో సమస్యలు తిష్ట వేశాయి**
**- బిజెపి, టిడిపి, జనసేన కూటమి అభ్యర్థి గొండు శంకర్**

**శ్రీకాకుళం, మార్చి 28, మేజర్‌న్యూస్:** వైసిపి నిరంకుశ పాలనలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేయడంతో రాష్ట్రం పూర్తిగా అధోగతి పాలయిందని బిజెపి, టిడిపి, జనసేన కూటమి అభ్యర్థి గొండు శంకర్ అన్నారు. నగరంలోని కృష్ణా పార్క్ జంక్షన్ లో నిర్మించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీరు, సాగునీరు, మురుగునీరు సమస్య తీవ్రంగా వేధిస్తోందన్నారు. డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అధ్వానంగా మారిందని అండర్ డ్రైనేజీ వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నగరంలో ఇరుకైన రోడ్ల పట్ల రోడ్ల వల్ల ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని దీనిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. జిల్లాలో ప్రతిష్టాత్మకమైన కోడి రామ్మూర్తి స్టేడియాన్ని పూర్తిగా శిథిలావస్థకు చేర్చిన ఘనత వైసీపీకే దక్కుతుందని చెప్పారు. శ్రీకాకుళం నుంచి ఆమదాలవలస వెళ్లే రోడ్డు పూర్తిగా గోతులమయంగా మారిందని నిత్యం ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్న వైసీపీ నాయకులకు చీమకుట్టినట్లు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల అభ్యున్నతికి పాటుపడింది తెలుగుదేశం పార్టీ జాతీయ



అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు. బీసీ డిక్లరేషన్ ద్వారా వృద్ధులకు రూ 4000 పెంచిన పెన్షన్ అందజేయడం జరుగుతుందని వివరించారు. బీసీలకు రక్షణ చట్టాన్ని కూడా తీసుకొస్తామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 300 మంది బీసీలను దారుణంగా హత్యకు గురికాబడ్డారని తెలిపారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి విజయం సాధించడం ఖాయమని నీలి మీడియా చెప్పే అసత్యాలను ప్రజలు నమ్మవద్దని కోరారు. మీరంతా ఆదరించి తనని గెలిపిస్తే మీ ఆశలు నెరవేరే దిశగా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపి బిజేపి, జనసేన కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చలివేంద్రం.. మజ్జిగ కేంద్రం ప్రారంభం



**పార్వతీపురం, మా ర్చి 28, మేజర్ న్యూస్:** మన్యం జిల్లా కురుపాం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరి చర్ల వీరేష్ చంద్ర దేవ్ ప్రయాణికుల, వాహన దారుల ఇతరత్రా పను లపై కురుపము పరిసర ప్రాంతాలకు వచ్చిన ప్రజల దాహార్తిని వేసవికాలం రీత్యా తీర్చేందుకు కురుపాం ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న ప్రాంతంలో మజ్జిగ కేంద్రం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గురువారం కేంద్రాన్ని ప్రారంభిస్తూ కేవలం మానవతా దృక్పథంతో ఇతరత్రా ఆలోచ నలకు చోటు లేకుండా పార్టీలకు సంబంధం లేకుండా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని వేసవి కాలం పాటు 60 రోజులు అన్నిటివిగా కొనసాగించబడుతుందని పూర్తి తన వ్యక్తిగత సహకారంతో చలివేంద్రం నిర్వహణ జరుగుతుందని వీరేష్ దేవ్ తెలిపారు. తనకు అవకాశం ఉన్నంత మా మేరకు ప్రజలకు సేవ చేయాలన్న దృక్పథంతో నిర్ణయాన్ని తీసుకున్నట్లు ప్రజలంతా సహకరించి చలివేంద్రం నిరాటంకంగా కొనసాగేందుకు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కూటమి తరుపున భాజపా జనసేన ప్రతినిధులు స్వచ్ఛంద సేవ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా.. అందర్నీ కలుస్తూ

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే

ల మండలంలోని రంగంపేట గ్రామపంచాయతీలో గురువారం ఎమ్మెల్యే జోగారావు తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు అయితే ఎన్నడూ లేని విధంగా కేవలం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఓటర్లనే కలవకుండా ప్రతిప క్షాలకు చెందిన వారిని కూడా ఆప్యాయంగా పలకరిస్తూ మరోసారి ఎమ్మె ల్యేగా తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఆ పార్టీ సర్పంచ్ ఎంపీటీసీ తో పాటు కీలక నాయకులైన తేల శివ నాయుడు తో కలిసి పంచాయతీ పరిధి లో గల ప్రతివీధుల్లో అలాగే అనుసంధాన గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశా రు. ఇంటింటికి తిరుగుతూ ఇప్పటివరకు జగన్ పాలనలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందాయని వాటి ఫలాలు కూడా రానున్న రోజుల్లో పొం దాలంటే రాష్ట్రానికి జగన్ నాయకత్వం ఎంతో అవసరం అని తెలిపారు. ప్రతి సంక్షేమ పథకం కొనసాగించాలంటే ప్రజల మద్దతు కూడా వైయస్సార్ కాం గ్రెస్ పార్టీకి ఎంతో అవసరం అని, ఈ విషయాన్ని తెలుసుకొని రానున్న ఎన్ని



కల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తమ బలాన్ని చూపించాలని ఓటర్లను కోరా రు. గతంలో వెంకంపేట పంచాయతీ పరిధిలో తాగునీటి సమస్య ఉండేదని ఇప్పుడు అది శాశ్వతంగా పరిష్కరించామని ,అలాగే అనేక సీసీ రోడ్లు కాలు వలను ఏర్పాటు చేశామని ,జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# మలేరియా ప్రభావిత ప్రాంతాలపై పూర్తి అవగాహన ఉండాలి

## రాష్ట్ర ఉప సంచాలకులు రామనాథరావు

పార్వతిపురం రూరల్ మార్చి 28 (మేజర్ న్యూస్) : జిల్లాలో మలేరియా ప్రభావిత ప్రాంతాలపై పూర్తి అవగాహన ఉండాలని, ఎన్సివిబిడిసి రాష్ట్ర ఉప సంచాలకులు ఏ.టి. రామనాథరావు అన్నారు. తోణాం, పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులు గురువారం అయినా పరిశీలించారు. మలేరియా, డెంగ్యూ మొదలగు జ్వరాలు నమోదు వివరాలు, నిర్ధారణ పరీక్షలు, అందజేస్తున్న చికిత్సా వివరాలపై సిబ్బందిని ఆరా తీశారు. ఎమ్3, ఎమ్ఎఫ్7 ల్యాబ్ రికార్డులను నిశితంగా పరిశీలించి నివేదికలు స్పష్టంగా ఉండాలని ల్యాబ్ సిబ్బందిని ఆదేశించారు. జ్వర లక్షణాలతో ఆసుపత్రికి వచ్చిన వారికి రక్త పూతలు సేకరించాలన్నారు. మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో ఫీవర్ సర్వలెన్స్,ఫోకల్ స్ప్రేయింగ్ తదితర నివారణ చర్యలు చేపడుతున్న తీరుపై క్షేత్ర స్థాయి సిబ్బందిని ఆరా తీశారు. మలేరియా,డెంగ్యూ నిర్ధారణ అయితే వివరాలు వెంటనే ఐహెచ్ఐపి పోర్టల్ లో నమోదు చేయాలని, ప్రాంతంలో జ్వర నిర్ధారణ సామూహిక రక్త పరీక్షలు నిర్వహించి, దోమల వ్యాప్తి నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో మలేరియా ప్రభావిత ప్రాంతాలలో ఎక్కువగా దృష్టి సారించాలని, ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వలెన్స్ చేపట్టాలని తద్వారా మలేరియా, డెంగ్యూ



జ్వరాలు త్వరితగతిన గుర్తించి, చికిత్స అందజేయడం, అదేవిధంగా దోమల వృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించి నియంత్రణ చర్యలు చేపట్టడం తదితర కార్యచరణ ప్రణాళిక ప్రకారం చేపడుతూ ఉండాలని తద్వారా రానున్న వర్ష రుతువులో జ్వరాలు ప్రబలకుండా అదుపులో ఉంటాయన్నారు. శాఖల సమన్వయంతో జిల్లా స్థాయి, మండల స్థాయి సమావేశాలు నిర్వహించి దోమల వ్యాప్తి నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత అంశాలపై సమీక్షలు జరపాలన్నారు. డ్రైడే పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పర్చాలన్నారు. జిల్లాలో దోమల మందు స్ప్రేయింగ్ కు ఎంపిక కాబడిన 401 గ్రామాల్లో మొదటి విడత స్ప్రేయింగ్ మే15 నుండి ప్రారంభమవుతుం దన్నారు. ఆయనతోపాటు జిల్లా మలేరియా అధికారి టీ జగన్మోహన్రావు సిబ్బంది ఉన్నారు.

# సమస్యాత్మక ప్రాంతాల్లో ఎస్పీ పర్యటన

## ఎన్నికలవేళ సరిహద్దులో పటిష్టంగా నిఘ

**పార్వతిపురం, మార్చి 28, మేజర్న్యూస్:** సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా సరిహద్దు గ్రామాలలో పోలీస్ శాఖ పరంగా మరింత పటిష్టంగా ఏర్పాటు చేశామని, ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ద్వారా ఎప్పటికప్పుడు పరివేక్షిస్తు న్నామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.,ఎల్విన్పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఒరిస్సా సరిహద్దు గ్రామాలైన లడ,కొందుకుప్ప మరియు సమస్యాత్మక గ్రామం అయినటువంటి చింతలపాడు పోలింగ్ స్టేషన్ల భవనాలను సందర్శించి వాటి యొక్క స్థితి గతులు,మౌలిక వసతులు,భద్రత పరమైన ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకొని సలహాలు ఇచ్చారు. కురుపాం మండలంలోని ములిగూడ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర న



ఆకస్మిక తనిఖీ చేసి నాటుసారా గంజాయి అక్రమ రవాణా అరికట్టుటలో భాగంగా వాహన తనిఖీ నిర్వహిస్తూ చెక్ పోస్ట్ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు.ఈ పోలింగ్ స్టేషన్స్ సందర్శనలో ఆయన తో పాటుగా ఎల్విన్పేట్ సి.ఐ పి.సత్యన్నారాయణ, ఎల్విన్పేట్ యస్.ఐ బి.శివప్రసాద్ పాల్గొన్నారు.

# సూర్య పార్వతీపురం

# ఓటర్లను బెదిరిస్తున్న వాలంటీర్లపై చర్యలు తీసుకోవాలి



**మక్కువ, మార్చి 28, మేజర్న్యూస్:** మండలంలోని పనసభద్ర గ్రామంలో నలుగురు వాలంటీర్లు వైసీపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడమే కాకుండా, ఓటర్లను వారు చెప్పినట్లు వినకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాకుండా ఆపేస్తామని బెదిరిస్తున్న వాలంటీర్లపై చర్యలు తీసుకోవాలని మండల టీడీపీ అధ్యక్షులు గుల్ల వేణుగోపాల్ నాయుడుతో కలసి అదే గ్రామానికి చెందిన కొండగొర్రి సంతోష్ కుమార్ యంపిడివో కు వాలంటీర్లు మాట్లాడిన మాటలు, ఆడియో, వీడియో, ఫోటోలు తో కూడిన వినతిని అం దించి వారిపై పూర్తి స్థాయిలో ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకోవా లన్నారు. ఈ విషయంపై ఎమ్పిడిఒతో పాటు కేంద్ర ఎన్నికల సంఘానికి, జి ల్లా కలె క్టర్కి ఫిర్యాదు చేయడం జరిగిదన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ పి మల్లేశ్వరరావు, చింతల తవిటి నాయు డు, మింది సింహాచలం, బి గౌరీ శంకర్రావు, గొంగాడ భూషణ్ రావు, దాకే టి గౌరీ నాయుడు, రౌతు రామారావు, అల్లు నారాయణ రావు పాల్గొన్నారు.

# ఈవీఎంలపై పూర్తి అవగాహన ఉండాలి

## ఆర్వో కే హేమలత



**పార్వతిపురం రూరల్, మార్చి 28, మేజర్న్యూస్:** ఎన్నికల సిబ్బంది తప్పనిసరిగా ఈవీఎంల పై పూర్తి అవగాహన ఉండాలని, ప్రభుత్వం ఇస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసు కోవాలని ఆర్వో కే హేమలత అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోపై ట్రైనింగ్ కార్యక్రమంలో వివిధ సూచనలు గురువారం ఆమె ఇచ్చారు. అక్కడే ఎర్పాటు చేసిన తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పాట్లును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పార్వతిపురం తహసీల్దార్ శ్రీ కె ఆనందరావు పాల్గొన్నారు.

# నేడు కురుపాంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**గరుగుబిల్లి, మార్చి 28, మేజర్న్యూస్:** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్ర మమును కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శు క్రవారం నిర్వహిస్తున్నామని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూ దనరావు తెలిపారు. ఈమేరకు మండల పరిధిలోని నాగూరు గ్రామంలో గురువారం స్థానిక విలేకరు లతో మాట్లాడారు. కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, భారతీ య జనతా పార్టీ, ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య దర్శి వీరేష్ చంద్ర దేవ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటా రన్నారు. ఈ మేరకు మండలం పరిధిలోని ఆయా గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన, నాయకులు, సాధికార సారథులు, యూనిట్ ఇంచార్జిలు, క్లస్టర్ ఇంచార్జిలు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మధుసూదనరావు కోరారు.

# ఫార్మా కాలుష్యంపై తాడి గ్రామస్తులు నిరసన

### -గ్రామం తరలించనందుకు నిరసనగా

### ఓటింగ్ లో పాల్గొనము అంటూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత



అనకాపల్లి ,పరవాడ, మార్చి 28 మెజర్ న్యూస్:గ్రామానికి కూతవేట దూరంలోనే ఫార్మా పరిశ్రమలు , గ్రీన్ బెల్ట్ లేకుండా, ఫార్మా వ్యర్థాల నిల్వ ప్రదేశము తమ గ్రామానికి అతి దగ్గరగా ఉన్నందున తమ గ్రామాన్ని తరలించాలి అంటూ గత కొంతకాలంగా తాడి గ్రామస్తులు చేస్తున్న ఆందోళనకు ప్రభుత్వం దిగి రాకపోవడంతో సార్వత్రిక ఎన్నికల సమయంలో తాడి గ్రామస్తులు తమ గ్రామాన్ని తరలించనందుకు నిరసనగా ఓటింగ్లో పాల్గొనమని ఓటింగ్ ని బహిష్కరిస్తామని అంటూ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. పరవాడ మండలం తాడి గ్రామస్తులు, తాడి గ్రామ ప్రజలందరూ తాడి గ్రామాన్ని ఫార్మా కాలుష్యంకు దూరంగా తరలిస్తామంటూ అధికారులు,నాయకులు ఇచ్చిన వాగ్దానాలు విని విసిగిపోయి మళ్లీ ఎలక్షన్ రావడంతో అధికారులు,నాయకులు వచ్చి హామీలు ఇస్తారని మీ హామీలు ఇంకా మాకు వద్దు అంటు మా గ్రామం తరలించి మీ మాటలు నిలబెట్టుకోలేకపోవడం తో గ్రామ ప్రజలందరూ ఓటు వేయకూడదని నిర్ణయించుకున్నమని అంటు శుక్రవారం తాడి గ్రామస్తులు అనకాపల్లి కలెక్టర్ కార్యాలయం కుచేరుకుని అక్కడ డిఆర్వో దయానిధికి సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోమ%శీ%టూ నిరసన వ్యక్తం చేస్తూ వినతిపత్రం అందించారు. అనంతరం అనకాపల్లి ఆర్ డి ఓ కార్యాలయంలో కూడా వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాధవిశెట్టి నీలబాబు ,బొడ్డపల్లి అప్పారావు, కోమటి కుల దీప్ రాజు, గూటూరి శ్రీనివాసరా వు, గుమ్మాల రాము కోమటి, సూరి బాబు గొల్లవిల్లి సత్తిబాబు ,జుత్తుక మాదారావు ,కోమటి రామారావు ,కోమటి అచ్చు బాబు ,సాలపు రాజు తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఎన్ ఫోర్స్ మెంట్ టీములు మరింత చురుకుగా పనిచేయాలి

### ఏజిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున పోలీస్ కమిషనర్ డా.ఎ.రవిశంకర్ వెల్లడి




విశాఖపట్నం, మార్చి 28, మేజర్న్యూస్: సాధారణ ఎన్నికల కోసం జిల్లాలో నియమించిన వివిధ ఎన్ ఫోర్స్ మెంట్ టీములు మరింత చురుకుగా పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, పోలీస్ కమిషనర్ డా.ఎ.రవిశంకర్ రిటర్నింగ్ అధికారులు, ఎన్ ఫోర్స్ మెంట్ ఏజెన్సీల నోడల్ అధికారులను ఆదేశించారు. సీజర్స్ చేయడంలో రాష్ట్రస్థాయిలో మన జిల్లా ముందు వరుసలో ఉండే విధంగా అధికారులు కృషిచేయాలని ఆకాంక్షించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎలక్షన్ సీజర్స్ మేనేజ్ మెంట్ సిస్టమ్ ( ఈ.ఎస్.ఎం.ఎస్ ) పురోగతిపై జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మరియు పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ.ఎస్.ఎం.ఎస్ ద్వారా కేసులు నమోదు చేయడంలో మరింత పురోగతి కనిపించాలని పిలుపు నిచ్చారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ నుంచి ఇప్పటివరకు రూ. 53.49 లక్షలు మాత్రమే సీజర్స్ ద్వారా నగదు పట్టుబడిందన్నారు. ఇందులో కొన్ని శాఖల నుండి ఎటువంటి కేసులు నమోదుకాలేదని, ఈ విషయంలో ఆయా నోడల్ అధికారులు, ఎన్ ఫోర్స్ మెంట్ ఏజెన్సీ బృందాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ఎయిర్ పోర్ట్ అథారిటీ, పోర్టు ట్రస్ట్ , ఆదాయపు పన్ను, కస్టమ్స్, రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్, స్టేట్ జి.ఎస్.టి శాఖల అధికారులు సీజర్స్ పై నిఘాను మరింత పటిష్టం చేయాలన్నారు. అనుమానస్పదంగా ఉన్న ఏ ఒక్కదానిని విడిచిపెట్ట వద్దని, సరైనా ఆదారాలు లేనిఎడల కేసు నమోదుచేయాలని ఆదేశించారు. ఇకపై ఎన్ ఫోర్స్ మెంట్ బృందాలు, పోలీసు అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికే ఎం.సి.సి టీముల ద్వారా అన్ని ప్రాంతాల్లో నిఘా ఉంచామని, వీటితో పాటు ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, వి.ఎస్.టి, వి.వి.టిలు క్షేత్రస్థాయిలో పనిచేస్తాయన్నారు. పోలింగ్ స్టేషన్లు ఉన్న లొకేషన్లతో పాటు సమస్యాత్మక , సమస్యాత్మక లేని పోలింగ్ స్టేషన్లను ఆయా అధికారులు ముందుగానే పరిశీలించుకోవాలని తెలిపారు. మరో మూడు వారాల్లో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుందని, ఆ రోజు నుంచి ఎం.సి.సి టీములు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ మరింత చురుకుగా పనిచేయాలని పేర్కొన్నారు. రాజకీయ పక్షాల సమావేశాలు, ర్యాలీల కోసం సువిధా యాప్ నందు దరఖాస్తు చేసుకున్న 48 గం.ల్లోగా అనుమతులు మంజూరుచేయాల్సి ఉన్నప్పటికీ 24 గం.ల్లోనే అనుమతిని మంజూరుచేసేలా రిటర్నింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎప్పటికపుడు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని, ఎట్టిపరిస్థితిల్లో పెండింగ్ ఉంచరాదని స్పష్టం చేశారు. పోలింగ్ విధులను నిర్వహిస్తూ ఓటు వేయలేని వారికోసం పోస్టల్ బ్యాలెట్ ఉందని, వాటికోసం ప్రతి శాఖలో ఒక నోడల్ అధికారిని నియమించడం జరిగిందన్నారు. ఆయా నోడల్ అధికారులు కోరిన విధంగా ఫారం-12 లేదా ఫారం-12డిలను సరఫరా చేస్తామని, తద్వారా తమ ఓటు హక్కును వినియోగించు కోవచ్చని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో ఎం.సి.సి జిల్లా నోడల్ అధికారి మరియు జీవిఎంసి కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, రిటర్నింగ్ అధికారులు, ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల నోడల్ అధికారులు, ఎస్ఈబి, పోలీస్, అటవీ, ఎక్సైజ్, పోస్టల్, ఆదాయపు పన్ను, ఎయిర్ పోర్ట్, సిఆర్పిఎఫ్, జిఎస్టి, రెవిన్యూ ఇంటిలిజెన్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం, గొలుగొండ మండలాల్లో జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆకస్మిక తనిఖీలు



నర్సీపట్నం, మార్చి 28, మేజర్ న్యూస్ : నర్సీపట్నం, గొలుగొండ మండలాల్లో గురువారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి, జిల్లా ఎస్పీ కె.వి మురళీకృష్ణతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పోలింగ్ స్టేషన్లు, పోలీస్ చెక్ పోస్టులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పనితీరును ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. నర్సీపట్నం మండలం గబ్బాడ లోని ఎంపీయుపి స్కూల్, గొలుగొండ మండలం ఏ ఎల్ పురం మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల, కృష్ణదేవి పేట ఎంపీపీ స్కూల్ పోలింగ్ స్టేషన్లను పరిశీలించి మౌలిక వసతులు, భద్రత ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. గొలుగొండ మండలం ఎర్రన్నపాలెం, కేడీపేట పోలీస్ చెక్ పోస్టులను, గొలుగొండ గ్రామం వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి తగు సూచనలు ఇచ్చారు. వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని, వాహనాలను సునిశితంగా పరిశీలించాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, మద్యం, నాటుసారా, గంజాయి అక్రమ రవాణా వంటి వాటిపై కఠినంగా వ్యవహరించాలని, నగదు, బంగారం, వెండి, ఇతర విలువైన లోహాలు మరియు ఉచిత కానుకలు పంపిణీ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డిఓ మరియు ఎన్నికల రిటర్నింగ్ అధికారి హెచ్ వి జయరాం, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఎం సి సి నోడల్ అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎంపీ అభ్యర్థి బూడిని కలిసిన పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్, వైసీపీ నాయకులు



అనకాపల్లి పరవాడ మార్చి 28 మేజర్ న్యూస్: అనకాపల్లి పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిని పెందుర్తి నియోజక వర్గం వైసీపీ ఎమ్మెల్యే వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అదిప్ రాజ్ ఆధ్వర్యంలో పెందుర్తి నియోజకవర్గంలో వైసీపీ ముఖ్య నాయకులతో కలిసి మాడుగుల నియోజకవర్గంలో గల తారువ లో కలిశారు ఈ సందర్భంగా బూడి ముత్యాల నాయుడు ను అనకాపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా నియమించిన సందర్భంగా సాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ , రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు ,పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు , వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, పెందుర్తి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పల నాయుడు, వై.సి.పి నాయకులు వెన్నెల సింహాద్రి, రేగా రావు, ఎంపీపీ లు, జడ్పీటీసీ లు, పెందుర్తి నియోజకవర్గ వై.సి.పి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## 20 లీటర్ల సారాతో ఒకరు అరెస్ట్



జి.మాడుగుల మేజర్ న్యూస్. మార్చి 28.మండల కేంద్రం సమీపంలోని ఉరుము జన్న?న్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులకు సారా తరలిస్తున్న వ్యక్తి తారాస పడ్డారు. అతనిని నుండి ఇరవై లీటర్ల సారా ను స్వాధీనం చేసుకోని శుక్రవారం అరెస్ట్ చేశామని సారా తరలిస్తున్న వ్యక్తి గాంధీ నగరం గ్రామానికి చెందిన పుర్ణరావుగా ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

## సెమ్స్‌తో బుల్లయ్య

# కళాశాల ఒప్పందం




విశాఖపట్నం, మార్చి 28: సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైమ్ అండ్ షిప్ బిల్డింగ్ (సి.ఇ.ఎం.ఎస్)తో డా. లంకపల్లి బుల్లయ్య కళాశాలలు ఎంఓయూ కుదుర్చుకున్నట్టు బుల్లయ్య కళాశాలల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ జి.మధు కుమార్ వెల్లడించారు. ఈ మేరకు గురువారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఎంవోయూపై సంతకాలు చేస్తున్నామని, ఈ సందర్భంగా అనేక కొత్త కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఇంజనీరింగ్, నాన్-ఇంజనీరింగ్ విద్యార్థులకు అధు నాతన సాంకేతికతలలో సెమ్స్ శిక్షణని స్తుందన్నారు. సెమ్స్ తో ఎం ఓ యు కుదుర్చుకోవడం కళాశాలకు ప్రాముఖ్యత సంతరించుకుందని తెలిపారు. సెమ్స్ విద్యార్థులకు శిక్షణతో పాటు అద్భుతమైన ఎలక్ట్రానిక్ ల్యాబ్లను ఏర్పాటు చేసిందన్నారు. సీస్సార్ నిధుల ద్వారా విద్యార్థులకు ఉచిత కార్యక్రమాలను కూడా అందిస్తారని చెప్పారు. తమకు సహకరించిన సెమ్స్ సీఈఓ సేతు మాధవన్, కార్యదర్శి డాక్టర్ జీ. మధు కుమార్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సెమ్స్ గురించి మాట్లాడుతూ సెమ్స్ కు వైజాగ్, ముంబైలలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఉన్నాయని, వాటిలో అద్భుతమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయి అన్నారు.వాటిలోని 3డి ప్రింటింగ్, డిజైన్లు, రోబోటిక్స్, తదితర అధునాతన సాంకేతికతలతో విద్యార్థులకు శిక్షణ ఇస్తుందని వివరించారు. సెమ్స్ లో ప్రభుత్వం 100 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టిందని, ఇప్పటి వరకు 13,000 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారని వెల్లడించారు. ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం నగరం నడిబొడ్డున ఉన్న విద్యార్థులకు శిక్షణ ఇవ్వడమే అన్నారు. ఈ కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ కావాలని ఆయన ఆకాంక్షించారు. సెమ్స్ ప్రధాన లక్ష్యం విద్యార్థులకు ముఖ్యంగా మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, లాజిస్టిక్స్లో ఉపాధి కల్పించడం.. సర్టిఫికేట్ భారత ప్రభుత్వంచే అందించి ఉపాధి కల్పించడమేనని తెలిపారు. కోర్సు వ్యవధి 2 వారాల నుండి 6 నెలల వరకు ఉంటుందని, వీటిలో కొన్ని కోర్సులు ఉచితమని, కొన్నిటికి నామ మాత్రం ఫీజు ఉంటుందని తెలిపారు, వీటిల్లో బుల్లయ్య కళాశాల విద్యార్థులే కాకుండా అసక్తి ఉన్న ఇతర కళాశాల విద్యార్థులు కూడా చేరవచ్చని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఓ ఓ సీడీర్ గోపీ కృష్ణ శివం, పి.జి. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎస్.కె. చక్రవర్తి, ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. దీపక్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు

# అట్టహాసంగా ప్రారంభమైన వైసీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయం

అక్కయ్యపాలెం మేజర్ న్యూస్ కార్యాలయం ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు సర్వమతాల ప్రార్థనల నడుమ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కే కే రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం బాలయ్య శాస్త్రి లేఔట్ వద్ద గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది.ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి సర్వ మతాల ప్రార్థనల నడుమ పార్టీ కార్యాలయాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా పార్టీ కార్యాలయం ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హెూమం లో పాల్గొన్న ఆయన జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా వైది సుబ్బారెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో పాటుగా కార్యకర్తలు స్థానిక ప్రజలు తరలి రావడం అభినందనీయమన్నారు. 2014లో చంద్రబాబు నాయుడు ఓటమిని ఏర్పాటు చేసి గెలిచిన అనంతరం ప్రజల కష్టాలను విస్మరించారని అన్నారు. దింతో 2019 ఎన్నికల్లో టిడిపికి రాష్ట్ర ప్రజలకు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. అనంతరం అధికార పీఠాన్ని స్వీకరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమానికి నవరత్నాలను చల్లుతూ పేద మధ్య తరగతి ప్రజలకు అండగా నిలిచారని అన్నారు. ప్రతి చిన్నారికి విద్య అర్హత కలిగి ఉండాలని లక్ష్యంతో విద్య వ్యవస్థలో మార్పులను తీసుకొచ్చి సంచలనమాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటూ విద్యా వ్యవస్థను ప్రజలకు చేరువ చేశారని అన్నారు. విద్యా ఉపాధి ఆరోగ్యం పెద్ద వేస్తూ సుపరిపాలన అందించారని గుర్తు చేశారు.2019 ఎన్నికల్లో గెలిచిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేటి వరకు నియోజకవర్గంలో కనిపించలేదని అటువంటి పరిస్థితుల్లో ఓటమిని



అధిగమించి ప్రజల కష్టాలను తెలుసుకుంటూ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారికి అండగా ఉన్న కేకే రాజుని ప్రజలు పెద్ద ఎత్తున ఆదరిస్తున్నారని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి నాయకులు కార్యకర్తలు ప్రజలను సమన్వయ పరుస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో నగర మేయర్ గొల గాని హారి వెంకట కుమారి, ఎం పి అభ్యర్థిని బొత్స ఝాన్సీ, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వైసీపీ జిల్లా అధ్యక్షులు కోల గురువులు.. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ మంత్రి పసుపులేటు బాలరాజు, మాజీ ఎమ్మెల్యే లు రహ్మాన్, తైనాల విజయ్ కుమార్, చింతలపూడి వేంకటరామయ్య, ఉత్తర నియోజక వర్గం ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకట్రావు, బాణాల శ్రీనివాసరావు మారిటైమ్ ఛైర్మన్ కాయల వెంకట రెడ్డి , రవి రాజు, జహీర్ అహ్మద్, ఫారుఖి, కాశీ విశ్వనాథ్, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వాటి ఇన్చార్జిలు పలు కార్పొరేషన్ చైర్మన్లు మాజీ చైర్మన్ డైరెక్టర్లు పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మరిడి మాంబ ఆలయం ప్రారంభం



పరవాడ, మార్చి 28 ,మేజర్ న్యూస్:మండలం లో గల రావాడ శివారు జల్లెలపాలెం గ్రామం లో మరిడి మాంబ అమ్మవారు నూతన ఆలయం లో అమ్మవారు నూతన విగ్రహం ప్రతిష్ఠ కార్యక్రమం ను శుక్రవారం నిర్వహించారు గ్రామానికి చెందిన మేడి శెట్టి మాణిక్యం (ఉత్సవ కమిటీ చైర్మన్ , మండల పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా ఆధ్వర్యంలో నిర్వహించగా. రెండు రోజుల గా పూజలు,సాంస్కృతిక కార్యక్రమాలు తో తప్పుడు గుల్లు,కోలాటం పోటీలు, గరిడి లు తో చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పల నాయుడు, పైలా జగన్నాథ రావు, పిల్లా రమకుమారి (యలమంచిలి మున్సిపల్ ఛైర్మన్ ,అట్ట సన్యాసి అప్పారావు , రొంగలి గోపాల్ కృష్ణా, మోటూరు సన్యాసి నాయుడు( సర్పంచ్), సారిపల్లి జోగి నాయుడు (మాజీ ఎంపీటీసీ) రామయ్య నాయుడు,వియ్యపు లక్ష్మీ (మాజీ సర్పంచ్), కావలి వెంకట లక్ష్మీ రాజు మాజీ (ఎంపీటీసీ), కోన రామారావు, మోటూరు వీరు నాయుడు, ఇందల కొండలరావు,పైల వరలక్ష్మీ, పైలా అక్కు నాయుడు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారు దర్శనం చేసుకుని అన్న ప్రసాదం స్వీకరించారు.

## అవంతి గెలుపు - భీమిలి అభివృద్ధికి మలుపు అంటూ ఇంటింట ప్రచారం

### ఎంపీ అభ్యర్థి బొత్స, ఝాన్సీ ఎమ్మెల్యే అభ్యర్థి అవంతి



ఆనందపురం మార్చి 28 మేజన్ న్యూస్:భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం తర్లువాడ పాలవలస గ్రామాలలో లక్ష్మి వారంభీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు యంపి అభ్యర్థి బొత్సా ఝాన్సీ ఎన్నికలు ప్రచారం లో బాగంగా 11వ రోజు కూడా ఇంటింటా తిరిగి మహిళలకు ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు ఈ 5ఏళ్ళు లో కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలన కోసం వివరించి ఆయన మళ్ళీ వస్తేనే ఈ మరిన్ని మంచి సేవలు సంక్షేమ పథకాలు అమలు అవుతాయని ఆయన వలనే పేదలకు బుడుగు బలహీనుల వర్గాల వారి మరింత న్యాయం జరుగుతుందని ఆయన ముఖ్యమంత్రి అవ్వాలి అంటే భీమిలి లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి మూడోసారి ముచ్చటగా యంయల్ఏ గా అవంతి ని, ఎంపీ అభ్యర్థిగా తనను గెలిపించాలని బొత్స ఝాన్సీ కోరారు, ఈ కార్యక్రమంలో పార్టీ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్లు ఎంపీటీసీలు కన్వీనర్లు గృహసారథలు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గజపతినగరం ముత్యమాంబ అమ్మ వారికి కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు ప్రత్యేక పూజలు



చోడవరం, మార్చి 28, మేజర్ న్యూస్ – మండలంలోని గజపతినగరం గ్రామ ప్రజల ఆరాధ్య దైవం ముత్యమాంబ అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే చోడవరం నియోజకవర్గ టిడిపి, జనసేన ,బిజెపి ఉమ్మడి అభ్యర్థి కే ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు గురువారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముత్యమాంబ అమ్మవారి దీవెనల తోపాటు, గ్రామ ప్రజల ఆశీస్సులు అందించాలని స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో , మాజీ జెడ్పిటిసి సభ్యులు కనిశెట్టి మత్స్యరాజు, షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు శరగడం రాము నాయుడు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొడ్డెడ నాగ గంగాధర్ ,మాజీ సర్పంచ్ కనిశెట్టి రామునాయుడు, పాల సంఘం అధ్యక్షులు పెంటకోట సూరిబాబు, టిడిపి యూత్ లీడర్ కనిశెట్టి నాగరాజు, ఆళ్ల రామకృష్ణ, కనిశెట్టి సుబ్బారావు పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత పాలిటెక్నికల్ కోచింగ్ సద్వినియోగం చేసుకోవాలి



దేవరాపల్లి, మార్చి 26 మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జరుగుతున్న పాలిటెక్నికల్ అండ్ రెసిడెన్షియల్ ఉచిత కోచింగ్ ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి దేవరాపల్లి ఉషోదయ కాన్సెప్ట్ స్కూల్ లో ప్రారంభిస్తున్నామని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు కె .వి రమణ, మండల అధ్యక్షుడు కోరుప్రోలు శ్రీను అన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఉచితంగా స్టడీ మెటీరియల్ ఇస్తూ అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీని ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి సంవత్సరం 20 నుంచి 30 మందికి మంచి ర్యాంకులు వస్తున్నాయన్నారు .ఈ కోచింగ్ సెంటర్ ను ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహిస్తామని అన్నారు. ఈ కోచింగ్ సెంటర్ నిర్వహించుటకు ఉచితంగా రోజులపాటు ఉషోదయ కాన్సెప్ట్ స్కూల్ లో క్లాస్ రూములు ఇస్తున్నందుకు ఉషోదయ యాజమాన్యం, పెద్దాడ వెంకటరమణ అప్పలనాయుడుకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు ముందుగా అప్లికేషన్ ఫారం ఫిల్ చేసి వారి పేర్లను నమోదు చేసుకోవాలని అన్నారు. ఇంకా పూర్తి వివరములు కోసం శ్రీను 9985250072. అజయ్ కుమార్ 9703556257. ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

## ఘనంగా మోదమాంబ పంచమ వార్షికోత్సవం

దేవరాపల్లి, మార్చి 28 మేజర్ న్యూస్ : మండలంలోని ములకలాపల్లి గ్రామంలో వెలసిన మోదమాంబ అమ్మవారి పంచమ వార్షికోత్సవ వేడుకలు గురువారం వేదమంత్రోచ్చరణ తో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## చోడవరంలో జోరుగా టిడిపి ఇంటింటి ప్రచారం



చోడవరం, మార్చి 28 ,మేజర్ న్యూస్ – చోడవరం పట్టణంలోని టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కే ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. కోటవీధి తదితర ప్రాంతాల్లో గురువారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక మహిళలు నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ ముడుసు ఇందు, గోవిందా, స్థానిక టిడిపి ఎంపీటీసీ చిన్న , బి.ఈశ్వరరావు, టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిడిపి జనసేన బిజెపి పార్టీల ఆత్మీయ సమావేశం

పాయకరావుపేట మార్చి 28 మేజర్ న్యూస్.పాయకరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం టిడిపి జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది.మూడు పార్టీల నాయకులు,కార్యకర్తలు అంతా కలిసి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఈ సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను,జనసేన మండల అధ్యక్షుడు నానాజీ, బిజెపి మండల అధ్యక్షుడు వేముల వెంకటేశ్వరరావు, మజ్జురి నారాయణరావు,జనసేన పట్టణ అధ్యక్షుడు ఆచంట నూకరాజు,దేవవరపు రఘు,వేములపూడి అప్పారావు,మూడు పార్టీల ముఖ్య నాయకులు,

17 సూర్య
విజయనగరం

# ఎన్నికల విధుల్లో పీవో లదే బాధ్యత

## : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**చీపురుపల్లి, మార్చి 28 మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో పిఓ ల విధులు అత్యంత ప్రతిష్టాత్మకం అని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. పిఓ గా విధులు నిర్వహించడం గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఒక్క తప్పు కూడా దొర్లకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ, విధులు, ఈవిఎంలు, వివి ప్యాట్ల పనితీరుపై పిఓలు, ఏపివోలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చీపురుపల్లి లో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో గురువారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ, ఈవీఎంల పనితీరు, పివోలు, ఏపివోల విధులు, బాధ్యతలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల కమిషన్ రూపొందించిన వీడియోను ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమాలను కలెక్టర్ నాగలక్ష్మి పరిశీలించారు. జిల్లాలోని 360 సున్నిత పోలింగ్ కేంద్రాల్లో మరింత అప్రమత్తంగా విధులను నిర్వహించాలన్నారు. ప్రతిచోటా పోలింగ్ కి 90 నిమిషాల ముందే తప్పనిసరిగా మాక్ పోల్ నిర్వహించాలని చెప్పారు. మాక్ పోల్ అనంతరం ఈవిఎంలు డిలీట్ చేయాలని, వివి ప్యాట్లు ఖాళీ చేసి సీల్ చేయాలని సూచించారు. పోలింగ్ ఏజెంట్లుగా వాలంటీర్లు ఉండకూడదని స్పష్టం చేశారు. హ్యాండ్ బుక్, చేయాల్సిన, చేయకూడని జాబితా, చెక్ లిస్ట్ లను తమతో పాటు ఉంచుకోవాలన్నారు. ముందు రోజు రాత్రే తప్పనిసరిగా పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని, ఉదయం 5.30 కే మాక్ పోల్ జరుగుతుంది కాబట్టి, ముందురోజు రాత్రే బూత్ లో ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. అందరికీ మొత్తం మూడు విడతల్లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. పిఓ లు ఫారం 17 సి, పిఓ డైరీ, పిఓ రిపోర్ట్, పిఓ డిక్లరేషన్ లను తప్పులు లేకుండా, ఖచ్చితమైన వివరాలతో నింపాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సహాదిత్ వెంకట త్రివినాగ్, ఆర్వోలు జోసెఫ్, బి. శాంతి, తహశీల్దార్లు, మాస్టర్ ట్రైనర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టార్ మండి గార్డెన్ రెస్టారెంట్

# ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, మార్చి 28, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పురపాలక సంఘం పాత బొబ్బిలి సమీపంలో బొబ్బిలి పార్వతీపురం హైవే రోడ్డు ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన స్టార్ మండి గార్డెన్ రెస్టారెంట్ ను గురువారం బొబ్బిలి ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు ప్రారంభోత్సవం చేశారు. ఆయన వెంట బొబ్బిలి నియోజకవర్గ జెసిఎస్ కన్వీనర్ శంబంగి వేణుగోపాలనాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు, పార్టీ అధ్యక్షుడు చోడిగంజి రమేష్, పట్టణ జెసిఎస్ కన్వీనర్ రేజేటి ఈశ్వరరావు, తదితరులు హాజరయ్యారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలంతా సహకరించాలి

## ఎస్సై ఆర్ జయంతి



**బాడంగి, మార్చి 28, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు ప్రజల భవిష్యత్తును నిర్ణయించేవని వాటిని ప్రశాంతంగా జరగటానికి ప్రజలంతా సహకరించాలని ఎస్ ఐ ఆర్ జయంతి అన్నారు గురువారం ఆమె ఆధ్వర్యంలో హరిజన పాల్తేరు గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె ప్రజలతో మమేకమై మాట్లాడుతూ ప్రజల భద్రతకు కావలసినటువంటి కేంద్ర రాష్ట్ర పోలీసు బలగాలు ఉన్నాయని ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలని, ప్రలోభాలకు లొంగొద్దని, ప్రజలకు అవసరమైన రక్షణ కల్పిస్తామని ఆమె భరోసా కల్పించి, ప్రజల్లో స్థైర్యాన్ని, ధైర్యాన్ని నింపారు. ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుతంగా ర్వహించేందుకు మీరంతా పోలీసులకు సహకరించా లని, ఎన్నికల నియమావళి నిబంధనలను, ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు గ్రామాల్లో ఎటువంటి ఆసాంఘిక కార్యక్ర మాలు నిర్వహించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతాం అని ఆమె అన్నారు మండలంలోని ప్రజలం దరికీ నేను అన్నివేళలా అందుబాటులో ఉంటానని ఆమె హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు బాడంగి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళను అవమానించడం సమంజసమా!

## టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు



**బాడంగి, మార్చి 28, మేజర్‌న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం వైసీపీ మ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పల నాయుడు నాలుగు రోజులు క్రిందట బొబ్బిలి నియోజకవర్గం దొమ్మూరవలస లో ఇంటింటి ప్రచారం కార్యక్రమం లో భాగంగా ఒక ఎస్టే గిరిజన మహిళను ఉద్దేశించి సీనియర్ ఎమ్మెల్యే అయి ఉండి అవహేళనగా మాట్లాడటం దారుణమని, కనీసం మహిళలను గౌరవించకపోగా ఆడవారే చీర కట్టు బొట్టు జాకెట్టు అనేటువంటి పదాలతో మహిళ దగ్గర మాట్లాడుతూ ఎస్టి గిరిజన జాతులను అవమానించారని ఇది ఎంతవరకు సమంజసం అని రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ పాలవలస గౌరు అన్నారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు.

# దేశం పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ సత్యవతి



**బొబ్బిలి, మార్చి 28, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మున్సిపాలిటీ లో గల మాజీ కౌన్సిలర్ శ్రీమతి రేవల్ల సత్యవతి గురువారం తెలుగు దేశం పార్టీలో చేరారు.ఈ మేరకు కోటలోకి వచ్చి తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవ శ్రీ బేబినాయన ,మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ తెంటు.లక్షుంనాయుడు ,జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ గిరడ అప్పలస్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బేబీ నాయనా మాట్లాడుతూ సత్యవతి కి పార్టీ లో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత





**బాడంగి, మార్చి 28, మేజర్ న్యూస్:** మండలంలోని హరిజన పాల్తేరు గ్రామ సమీపములో గల వేగావతి నది ఒడ్డున ఉన్న ఇసుక రీచ్ లో గురువా రం ఎటువంటి అనుమతి లేకుండానే అక్రమంగా ఇసుకను లోడ్ చేసి తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఎస్ఐ ఆర్ జయంతి ఆధ్వర్యంలోపోలీస్ సిబ్బంది తో కలిసి పట్టుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్ యజమాని పై కేసు నమోదు చేసి సదరు ఇసుక ట్రాక్టర్ తో పాటుగా డ్రైవర్ మరియు ఓనర్లను పోలీస్ స్టేషన్ కి తరలించి ధర్యాప్తు చేయటమైనది అని ఎస్ ఐ ఆర్ జయంతి విలేకరులకు తెలిపారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి



**బొబ్బిలి, మార్చి 28, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలో గల పోలింగ్ కేంద్రాలను గురువారం బొబ్బిలి మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి సందర్శించారు.ఈ మేరకు పురపాలక సంఘ పరిధిలో గల పాత బొబ్బిలి శ్రీ వెంకటేశ్వర మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్, డిపిఈపి స్కూల్ తారకరామా కాలనీ, డిపిఈపి స్కూల్ మల్లంపేట మరియు డిపిఈపి యుపి స్కూల్ గెస్ట్ హౌస్ కాలనీలలో ఉన్న పోలింగ్ స్టేషన్లను టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు ఆయా పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ లెవెల్ ఆఫీసర్లతో పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకనూ ఏవైనా మరమ్మత్తులు మరియు సదుపాయాలు కల్పించవలసి ఉన్నట్లయితే త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు.

# ఎమ్మెల్యే రెడ్డి శాంతిని గెలిపించడానికి మేము సిద్ధం

## ఎమ్మెల్యేను సత్కరించిన మండల నేతలు



**మెలియాపుట్టి, మార్చి 28, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్డి శాంతి గెలుపు ను ఎన్డీఏ కూటమి ఆపలేదని, పాతపట్నంలో మరోసారి వైఎస్‌ఆర్సిపి జెండా ఎగురు వేయడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని మెలియాపుట్టి మండల వైసిపి నాయకులు పలువురు గిరిజన సర్పంచులు, ఎంపీటీసీలు అన్నారు. గురువారం పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో.. ఎమ్మెల్యే రెడ్డి శాంతిని వారందరూ కలిసి దుశ్శాలువాతో ఘన ముగా సత్కరించారు. మారుమూల పల్లెలకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి సుపరి చితురాలు అని, ఆమెను గెలిపించడానికి నియోజకవర్గం ప్రజలంతా సిద్ధం గా ఉన్నారని అన్నారు. పాతపట్నం నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి అందించారు అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాలతో జన రంజకపాలన అందించారని, ఫ్యాను గాలికి ఎన్డీఏ కూటమి ఇంటికి వెళ్లడం ఖాయమని అన్నారు.ప్రత్యర్థులు ఎవరైనా...యుద్ధం ఏదైనా... విజయదుందుభి మోగించేది రెడ్డి శాంతేనని అన్నారు. ప్రజలకు మేలు చేసిన జగనన్న కు ప్రజలందరూ అండగా ఉన్నారని అన్నారు. ఎన్డీఏ కూటమికి ప్రజలు నమ్మే పరిస్థితిలో లేదన్నారు. జడ్పిటిసి సభ్యుడు గూడ ఎండయ్య, వైస్ ఎంపీపీ ఆది నాయుడు, మండల కన్వీనర్ పల్లి యోగి, పిఏసిఎస్ అధ్యక్షుడు ఉర్లాన బాలరాజు, అనపాన రాజశేఖర్ రెడ్డి, గూడ వసంతకుమారి, జమ్మయ్య ,భాస్కరరావు, శ్రీను, రంగారావు, రవికుమార్, బి. పాపారావు, యస్ భాస్కర రావు, సవర సుభాష్, సవర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దు చెక్ పోస్టు తనిఖీ చేసిన ఆర్ ఓ



**పాచిపెంట/పార్వతీపురం, మార్చి 28, మేజర్‌న్యూస్:** అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టును పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి , సాలూరు శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి సి. విష్ణు చరణ్ గురువారం తనిఖీ చేశారు. పి కోనవలస, పద్మాపురం చెక్ పోస్టులను తనిఖీ చేశారు. సాధారణ ఎన్నికల దృష్ట్యా ఆంధ్రా , ఒడిస్సా సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లు వద్ద నిరంతర పటిష్ట నిఘా ఉండాలని ఆయన అన్నారు. నమోదయిన కేసుల వివరాలు, సీజ్ చేసినవాహనాల వివరాలు, పట్టుబడిన నాటు సారా, రెండు చక్రాల వాహనాల వివరాలను అడిగి తెలుసు కున్నారు. అక్రమ మద్యం, నగదు తరలించకుండా 24 గంటలు పటిష్ట నిఘాను పెట్టాలని, చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ద్వారా చెక్ పోస్ట్ తనిఖీలను కంట్రోల్ రూమ్ నుండి ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని ఆయన తెలిపారు. చెక్ పోస్టుల వద్ద సీసీ కెమెరాలు పని తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. ఏ విధమైన ఉదాసీనతను ప్రదర్శించరాదని స్పష్టం చేశారు. వెబ్ కాస్టింగ్ విధిగా చేయాలని ఆయన అన్నారు. తహాశీల్దార్, ఎఫ్ ఎస్ టి బృందాలు నిఘా ఉండాలని ఆయన ఆదేశించారు.

# పార్టీలతో సంబంధం లేదు అన్ని వర్గాల ప్రజలకు సేవ చేస్తా గేదెల రామకృష్ణ



**సాలూరు, మార్చి 28, మేజర్‌న్యూస్:** పార్టీలతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సేవ చేస్తానని ఒక అవకాశం ఇవ్వాలని స్వతంత్ర అభ్యర్థి గేదెల రామకృష్ణ అన్నారు గురువారం ఉదయం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ 2024 శాసనసభ ఎన్నికల్లో సాలూరు నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని అన్నారు 2024 జనవరి నెలలో %నిశీ% ఉద్యోగానికి స్వచ్ఛందంగా పదవి విరమణ చేయడం జరిగిందని అన్నారు జిల్లా సెంట్రల్ బ్యాంక్ సబ్ డివిజనల్ అధికారిగా ఉద్యోగం చేయడం జరిగిందని అన్నారు మన్యం జిల్లా గోచక్క పంచాయతీ కొసరి వాని వలస గ్రామంలో జన్మించానని అన్నారు తల్లిదండ్రులు గిరిజన కులానికి చెందినవారు మని అన్నారు హరిజన గిరిజన వెనుకబడిన తరగతులు మైనార్టీలు గిరిజన గిరిజనేతర ప్రజలకు సేవ చేయాలని రాజకీయాల్లోనికి రావడానికి ఆలోచన వచ్చిందని అన్నారు ప్రజలు ఒక్కసారి అవకాశం ఇస్తే స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన తరువాత సాలూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని అన్నారు నియోజకవర్గం పరిధిలో సాగునీరు తాగునీరు విద్యుత్తు రహదారులు విద్య వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తానని అన్నారు అన్ని రంగాల్లో అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తానని గేదెల రామకృష్ణ తెలిపారు ఒక్కసారి స్వతంత్ర అభ్యర్థిగా నాకు అవకాశం ఇవ్వాలని సాలూరు నియోజకవర్గ ఓటర్లను కోరారు.

# కోడిశలలో టిడిపి ఎన్నికల ప్రచారం

## కోండ్రు కు బ్రహ్మరథం పట్టిన ప్రజలు

**రేగిడి, మార్చి 28, మేజర్‌న్యూస్:** మండలం కోడిశ పంచాయతీ లో టిడిపి అభ్యర్థి కోండ్రు మురళీ మోహన్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామస్తులు అధిక సంఖ్యలో మంగళవాయిద్యాలు, పుష్పగుచ్చాలతో ఎదురుగా వెళ్లి ఘనంగా స్వాగతం పలికారు.మహిళలు ఇంటింటికి కుంకుమ బొట్టు, మంగళహారతులు ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం లో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు . జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర లో బూటకపు హామీలతో అధికారం చేపట్టి అయిదు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు.ప్రజలందరూ వైసిపి పాలనపై విసుగు చెంది మళ్ళీ చంద్రబాబు నాయుడే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలని నమ్మకంతో టిడిపి కూటమి ని అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. టిడిపి కూటమి ప్రవేశపెడుతున్న సూపర్ సిక్స్ పథకాలు సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోండ్రు జగదీష్, మండల టిడిపి అధ్యక్షులు కిమిడి అశోక్ కుమార్, మాజీ డిసిసిబి ఉపాధ్యక్షులు దూబ ధర్మారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ ఎం ఉషారాణి, రాష్ట్ర తూర్పు కాపు సంఘం డైరెక్టర్ కర్నేన మహేశ్వర రావు, సర్పంచ్ గురాన రమేష్, రేగిడి, రాజాం, సంతకవిటి, వంగర మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాజన్న దొరను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం భరత్ శ్రీను



**సాలూరు, మార్చి 28, మేజర్‌న్యూస్:** 2024 శాసనసభ ఎన్నికల్లో డిప్యూటీ సీఎం రాజన్న దొరను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని వైఎస్ ఆర్సిపి మండల అధ్యక్షుడు ఎస్ భరత్ శ్రీనివాసరావు తెలిపారు గురువారం ఉదయం మరి పెల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం వైఎస్ఆర్సిపి మండల నాయకులు నాయకత్వంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు అనంతరము అధ్యక్షులు భరత్ శ్రీను మాట్లాడుతూ రాజన్న దొర నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది సాలూరు నియోజకవర్గం పరిధిలో విద్య వైద్యము సాగునీరు తాగునీరు పేదలకు ఇల్లు గిరిజన గిరిజనేతరులు సాగు చేస్తున్న భూములకు పట్టాల మంజూరు చేసి అంతమందికి న్యాయం చేశారని అన్నారు సాలూరు మండలం గిరి శిఖర పంచాయతీలు నేరెళ్లవ్వా నుండి గంజాయి భద్ర వరకు పగులు చెన్నూరు పట్టు చెన్నూరు పంచాయతీలకు రహదారి సౌకర్యము కల్పించిన ఘనత రాజన్న దొరదే అని అన్నారు విద్యకు కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించారని అన్నారు ఆయన నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు పార్టీలతో సంబంధం లేకుండా అంతమందికి అందేటట్లు కృషి చేశారని అన్నారు రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రాజన్న దొరను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల నాయకులు ఎస్ రామకృష్ణ కే పోలినాయుడు పి మాధవరావు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం



**బొబ్బిలి, మార్చి 28, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండలం పెంటగ్రామంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ అనపూర్ణసహితనగరేస్వర స్వామి దేవాలయం పునఃర్ని ర్మాణం జరిగిన తరువాత గురువారం దశమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ శుభసందర్భంగా ప్రత్యేకపూజలలో భాగంగా పూజా హెూమం, శ్రీపార్వతీపరమేశ్వరుల కళ్యాణమహోత్సవం పంచాయితీ జరుగుతు న్నాయని ఆలయకమిటీ అధ్యక్షులు మాజీ జెడ్పీటీసీ బేతనబపల్లి శివున్నా యుడు, బేతనపల్లి రమణమూర్తి పెద్దలు ఆలయ అర్చకబృందం మరియు సమరసతసేవాఫౌండేషన్ ధర్మప్రచారక్ ధూపంవాసు పాల్గొన్నారు.

# సి విజిల్‌కు ఫిర్యాదుతో ఆరుగురు వాలంటీర్లు తొలగింపు

**సంతబొమ్మాళి, మార్చి 28, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం సంతబొమ్మాళి, బోరుభద్ర పంచాయితీ లలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఆరుగురు వాలంటీర్ లను గురువారం విధులు నుంచి తొలగించి నట్లు ఎంపీడీఓ ఉమసుందరి తెలిపారు. సంతబొమ్మాళిలో అధికార వైసీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ బుధవారం చేపట్టిన ఎన్నికల ప్రచారం లో వాలంటీర్ లు కల్లూరి పాపారావు, వాదాల దుర్గారావు, అట్టాడ కామేశ్వరరావు, బొమ్మాళి ఉమాశంకర్‌లు పాల్గొన్నారని, బోరుభద్ర పంచాయతీ లో మల్ల అశ్విని, బొద్ద శ్రీలత లు ఉపాధి కూలీల కు ఎన్నికల ప్రచారం చేసారని టిడిపి అభ్యర్థి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం సి విజిల్ కు ఆధారాలు తో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆధారాలను పరిశీలించిన నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి టెక్కలి సబ్ కలెక్టర్ సూరజ్ కమర్ వలంటీర్లు వెంటనే విధుల నుండి తొలగించాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపిడివో ఉమాసుందరి తెలిపారు. ఆయన ఆదేశాలు తో రెండు పంచాయతీ లలో ఆరుగురు వలంటీర్లను పంచాయితీ లాగిన్ నుండి తొలగించాలని పంచాయితీ కార్యదర్శి లకు ఆదేశాలు జారీ చేశామని ఎంపిడివో ఉమాసుందరి తెలిపారు.

# అచ్చెన్న కూటమిలో ఉన్న ఓటమి భయం తప్పడం లేదు

## ఎంపీటీసీ, సర్పంచ్



**టెక్కలి, మార్చి 28, మేజర్‌న్యూస్:** టెక్కలి నియోజకవర్గం లో టెక్కలి మండలంలో మొన్న వైసిపి అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ వారి ఆధ్వర్యంలో టెక్కలి నియోజకవర్గం లో జరిగే అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజల యొక్క సూచనలు సలహాలు తీసుకొనుటకు వారి ఆఫీస్ నుండి ఫోన్లు చేసి అర్హులైన వారికే ఏ పథకమైన అందుతుందా లేదా అని తెలుసుకోవడం కోసం ప్రతి ఒక్క వ్యక్తిని ఫోన్ చేసి కనుక్కోవడం జరుగుతుంది. అందులో భాగంగా మొన్న తొలిసూరిపల్లి గ్రామం నకు చెందిన హనుమంతు. సింహాచలం అనే వ్యక్తికి ఫోన్ చేసి కొనుక్కోవడం జరిగినది వైయస్సార్ సున్నా వడ్డీ రుణమాఫీ 2,673/- కోవిడ్ సహాయం కింద 1,000/- వైయస్సార్ రైతు భరోసా 61,000/-వైయస్సార్ ఆసరా1,016/- రూపాయలుగా ఇవి మొత్తం కలిపి 95,689/- రూపాయలు సంక్షేమ పథకాల రూపంలో తీసుకోవటం జరిగినది అంతేకాకుండా ఆ వ్యక్తి తల్లి హనుమంతు మహాలక్ష్మి పేరుమీద వైయస్సార్ సున్నా వడ్డీ 1,001/- వైయస్సార్ ఆసరా 1,167/- వైయస్సార్ చేయూత 56వేల 250/- కోవిడ్ సహాయం1,000/- వైయస్సార్ పింఛన్ కానుక 46వేల 250/-వైయస్సార్ రైతు భరోసా 61,000/- మొత్తం చేకూరి లబ్ది 1,79,680/- అతను టిడిపి వ్యక్తి అయిన వైయస్సార్ ప్రభుత్వంలో పార్టీని చూడకుండా సంక్షేమ పథకాలు తల్లికి, భార్య కలిపి265369 రూపాయలు అందజేయడం జరిగింది కానీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు టెక్కలి నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి కింజరాపు. అచ్చెన్నాయుడు తన ఓటమిని ముందుగానే గ్రహించి తన కార్యకర్తలచే తన ఎల్లో మీడియా ద్వారా వైఎస్సార్సీపీ సీపీ అభ్యర్థి దువ్వాడ . శ్రీనివాస్ పై దుష్ప్రచారం మంచిది కాదని దమ్ముంటే ప్రజలకు అచ్చెంనాయుడు టీడీపీ ప్రభుత్వం లో ఏమి మంచి చేశాడో ప్రజలకు చెప్పి ప్రజక్షేత్రము లో తెల్చుకోవాలి కానీ ఇలాంటి దుష్ట ఆలోచనలు, ఇటువంటి దుష్ట రాజకీయాలు మంచిది కాదు అని తోలుసూరిపల్లి ఎంపీటీసీ ప్రతినిధిచింతాడ.అప్పన్న, సర్పంచ్ ప్రతినిధిబాగది.రామకృష్ణ మరియు తోలుసూరుపల్లి గ్రామ ప్రజలు పేర్కొన్నారు.అంతేకాకుండా మేము పైన ఇచ్చిన వివరాలు లో ఒక అంకె గానీ,సంఖ్య గానీ తేడా అచ్చెన్నాయుడు గానీ టీడీపీ కార్యకర్తలు దమ్ముంటే చూపించాలి లేకపోతే ఇటువంటి తప్పుడు ప్రచారాలు మనుకుంటనని అచ్చెన్నాయుడు చెప్పాలి.

# మళ్లీ వైసీపీని గెలిపిస్తేనే సంక్షేమం, అభివృద్ధి

## నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



**మాకవరపాలెం, మార్చి 28, మేజర్‌న్యూస్:** సంక్షేమం, అభివృద్ధి కోసం వైసిపిని గెలిపించాలని నర్సీపట్నం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కోరారు. గురువారం మాకవరపాలెం మండలం మల్లవరం గ్రామంలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో వైసీపీ ప్రకటించిన మేనిఫెస్టోను నూటికి 99 శాతం అమలు చేశామని చెప్పారు. 2014లో టీడీపీ 600 హామీలు ఇచ్చి కనీసం 60 కూడా నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. మళ్లీ సంక్షేమం, అభివృద్ధి కోసం వైసిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాకవరపాలెం ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు రుత్తల వాసు, జడ్పిటిసి పెట్ల భద్రాచలం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మూకల బాలకృష్ణ, కన్నూరు నాయుడు, బడ్డు గోవిందు, మల్లవరం సర్పంచ్ తాతాజీ, వైసీపీ నాయకులు పైల నాయుడు, తమరాన సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన జనసేన ఉమ్మడి అభ్యర్థి ప్రచారం

### - ముఖం చాటు వేసిన తెదేపా నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ బంగారు రాజు
### - అదే బాటలో అతని అనుచర గణం



**పూసపాటిరేగ, మార్చి 28, మేజర్‌న్యూస్:** జనసేన, తెదేపా, భాజాపా నీళ్లుమార్ల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిని లోకం మాధవి ఎన్నికల ప్రచారాన్ని పూసపాటిరేగ మండలంలో గురువారం లాంఛనంగా ప్రారంభించారు. వారం రోజుల కిందట వైకాపా నెల్లిమర్ల నియోజకవర్గం అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే అయిన బడ్డుకొండ అప్పలనాయుడు సెంటిమెంట్ దృశ్య ఈశాన్య భాగంలో ఉన్న కనిబెళ్ళ గ్రామం నుంచి ఎన్నికల సమరాన్ని పూరించగా, జనసేన ఉమ్మడి అభ్యర్థిని గా పోటీ చేస్తున్న లోకం మాధవి కూడా ఇదే గ్రామం నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టడం గమనార్హం. అయితే ఉమ్మడి అభ్యర్థినిగా పోటీ చేస్తున్న లోకం మాధవి ఎన్నికల ప్రచారంలో జన సైనికులు మినహా తెదేపాకు చెందిన ముఖ్య నాయకులంతా మొహం చాటేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. తెదేపాతో కలిసి ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన లోకమాధవ్ కి మాజీ మంత్రి, తెదేపా నేత అయిన పతివాడ నారాయణస్వామి నాయుడు ఎన్నికల ప్రచారానికి రాకపోవడంతో పాటు నెల్లిమర్ల తెదేపా ఇన్చార్జ్ కర్రోతు బంగారు రాజు కూడా మొహం చాటేయడం తెదేపా నాయకులు,, కార్యకర్తల్లో చర్చనీయాంసంగా మారింది. వీరితోపాటు పూసపాటిరేగ మండలానికి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యుడు హాయ్ తిరు ప్రసాదరావు తో పాటు మచ్కార నాయకులైన దంగా భూలోక, మైలపల్లి సింహాచలం, రిల్లి వలస సర్పంచు అప్పలరాజు అతని భర్త అయిన ఈశ్వర రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ దల్లి ముత్యాల రెడ్డి, బత్తివలస సర్పంచ్ వెంకటప్పడు వంటి తెదేపా ముఖ్య అనుచరులంతా డుమ్మా కొట్టడం లోకం మాధవి ప్రచారానికి ఆదిలోనే హంసపాదుగా మారింది. జనసేన,తెదేపా ఎడ మొహం, పెడ మొహం గా ఉన్న తరుణంలో లోకం మాధవి కి తెదేపా శ్రేణులు ఎడబాటుగా ఉన్నారని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. తెదేపాకు కంచు కోటగా ఉన్న నెల్లిమర్ల నియోజకవర్గం లో జనసేన, తెదేపా ఒకరికి ఒకరు పొసగక పోవడం వలన లోకం మాధవికి ప్రచార బలం చాప కింద నీరులా మారిందన్న అనుమానాలు రాజకీయ విశ్లేషకుల్లో వ్యక్తమవుతున్నాయి.

# కరకవలస, శ్రీముఖలింగం గ్రామంలో కార్యకర్తలకు ప్రచార రథంతో ఉత్సహం



**జలుమూరు, మార్చి 28, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలం కరకవలస గ్రామంలో బగ్గు రమణమూర్తి ప్రచార రథాన్ని ప్రారంభించి ప్రచారంలో తెలుగుదేశం, జనసేన, బిజెపిల సమన్వయం తో జరిగింది, ఈ కార్యక్రమంలో అత్యధికంగా ప్రజలు కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలు పాల్గొన్నారు, ముఖ్యంగా యువతకు,కార్యకర్తలకు నేనున్నానని భరోసా ఇచ్చా రు. ఇప్పుడు నమ్ముకున్న జగన్ వల్ల నిరుద్యోగకు ఉపాధి కరువైందన్నారు, తెలుగుదేశం సమయంలో నిరుద్యోగకు భరోసాగా ఉంటామని హామీ ఇచ్చారు,ఎన్నికల ప్రచారం నిర్వహించి శంఖరావం సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి, రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేయాలి.రాష్ట్రం నుండి సైకో పాలనను తరిమికొట్టాలి అని ప్రజలకు ఉమ్మడి టీడీపీ అభ్యర్థి, సీనియర్ నాయకులు బగ్గు రమణమూర్తి మండల నాయకులు శ్రీముఖ లింగం నగిరికటకం గ్రామంలో పలువురు తెలుగుదేశంలోకి రావా డ జగ న్మోహన్ పంచిరెడ్డి మురళి మోహన్ కుంచాలకోటేశ్వరరావు, బలగ పాపా రావు, కుంచాల తిరుపతి. గోవింద రావు, సతివాడ ధర్మారావు, చంద్రరావు, రాం బాబు, 50 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి టీడీపీ పార్టీలో చేరికలు జరిగాయి, ఇంకా ఎక్కువ సంఖ్యలో చేరికలు జరుగుతాయని కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారు. ప్రచార రథాన్ని తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి, యువ నాయకుల కార్యకర్తల సందడితో ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమానికి జలుమూరు మండలం నుంచి ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం




**గొలుగొండ, మార్చి 28, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండల కేంద్రం వద్ద చలివేంద్రాన్ని ఎంపీడీఓ రత్నకుమారి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ చలివేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ రోజారమణి, పంచాయతీ కార్యదర్శి రఘు, రమణ, ఎఒ సత్యనారాయణ పాల్గన్నారు.

# జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆకస్మిక పర్యటనలు



**గొలుగొండ, మార్చి 28, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ సంయుక్తంగా గొలుగొండ మండలంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ముందుగా ఏజెన్సీ లక్ష్మీపురం మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల పోలింగ్ స్టేషన్‌లను సందర్శించి మౌలిక వసతులు, భద్రత ఏర్పాట్లు గూర్చి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గొలుగొండ మండలం ఎర్రన్నపాలెం పోలీస్ చెక్ పోస్ట్ ను, కృష్ణ దేవి పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఏజెన్సీ లక్ష్మీపురం పోలీస్ చెక్ పోస్ట్ ను, గొలుగొండ గ్రామం వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ ను జిల్లాతనిఖీలు నిర్వహించి, అప్రమత్తంగా ఉండాలని, వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని, మద్యం, నాటు సారా, గంజాయి అక్రమ రవాణా అరికట్టాలని, నగదు, బంగారం, వెండి ఇతర విలువైన లోహాలు మరియు ఉచిత కానుకలు పంపిణీ చేసే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్పీ వెంట కేడీపేట ఎస్సై ఉపేంద్ర, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# సీతారాముల ఆలయ నిర్మాణానికి విరాళం



**మాడుగుల, మార్చి 28, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం తాటిపర్తి పంచాయతీలో శ్రీ సీతారాములవారి నూతన గుడి నిర్మాణం కొరకు మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు గురువారం 15వేల విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ ఒంద్రు కఅప్ప గంగమ్మ, క్లస్టర్ ఇంచార్జి గొల్లవిల్లి శ్రీరామమూర్తి, బూత్ ఇంచార్జి శంకర్రావు, శంకరం బాలరాజు, ఢిల్లీ నానాజీ, వేగి రాంబాబు, మింది వరాహమూర్తి, చందక ప్రసాద్, హరి హర భూపతి, జి.దేముడుబాబు, లక్ష్మి, కాసులమ్మ, మణి, జీ.వరలక్ష్మి, అంజలి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ విజయం సాధించడం ఖాయం

## మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు

**మాకవరపాలెం, మార్చి 28, మేజర్‌న్యూస్:** వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ విజయం సాధించడం ఖాయమని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. బుధవారం రాత్రి మాకవరపాలెం మండలం పైడిపాల గ్రామంలో ఎన్నికల శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ దేశంలో అన్ని రాష్ట్రాలకు రాజధానులు ఉన్నాయని, ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే రాజధాని లేదని, దీనికి ప్రతీ ఒక్కరూ సిగ్గు పడాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, వ్యవసాయం, పరిశ్రమలు ఇలా అన్నింటా రాష్ట్రం వెనుకబడిందని దుయ్యబట్టారు. మద్యం ద్వారా వచ్చే ఆదాయంతో సంక్షేమ పథకాలు అమలు చేయడం దారుణమన్నారు. పట్టాదారు పాసు పుస్తకములపై, భూమి సరిహద్దు రాళ్లపై ప్రభుత్వ చిహ్నం లేకుండా జగన్ రెడ్డి ఫోటో పెట్టుకోవడం ఎంత దారుణంగా ఉందని ఆయన



విమర్శించారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర, మండల పార్టీ అధ్యక్షులు ఆర్‌వై.పాత్రుడు, బీజేపీ మండల అధ్యక్షులు మిత్రినాయుడు, యువమోర్చ నాయకులు రాంబాబు, టీడీపీ నాయకులు శేషకుమార్, శ్రీను, గోవింద పాల్గొన్నారు.

# దాది జానకీ పుణ్య స్మృతి దినం సందర్భంగా పుష్పాంజలి ఘటించిన మున్సిపల్ కమిషనర్



**బొబ్బిలి, మార్చి 28, మేజర్‌న్యూస్:** ఓం శాంతి బ్రహ్మ కుమారీ రాజ యోగిని, ప్రపంచంలోనే మిక్కిలి స్థిర బుద్ధి కలిగిన స్త్రీ మూర్తి, బ్రహ్మకుమారీస్ శాఖలను 135 దేశాలకు పైగా విస్తరింపచేసిన ఘనత దాదీ జానకీ చెందుతుందని అక్కయ్య తెలిపారు. ఈ మేరకు గురువారం 4వ పుణ్య స్మృతి దినం సందర్భంగా బొబ్బిలి మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మీ స్థానిక బ్రహ్మ కుమారీస్ ఆశ్రమానికి వచ్చేసి దాదీజీ కి స్నేహ పుష్పాంజలి అర్పించారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ దాదీజీ ఈ సంస్థ కు చేసిన సేవలు అమోఘం అని కొనియాడారు. మరియు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆఫీసులో డ్రాఫ్ట్ మాన్ సివిల్ ఇంజనీరింగ్ సేవలు అందిస్తున్న సిహెచ్ జగన్నాథ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జ్యూట్ కార్మికుల పిఎఫ్ బకాయిలు చెల్లించాలి

**బొబ్బిలి, మార్చి 28, మేజర్‌న్యూస్:** శ్రీలక్ష్మి శ్రీనివాస జ్యూట్ కార్మికులకు పిఎఫ్ బకాయిలు చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీలక్ష్మి శ్రీనివాస జ్యూట్ కార్మికులకు పిఎఫ్ బకాయిలు చెల్లించకపోవడంతో కార్మికులకు పిఎఫ్ పెన్షన్ రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైసీపీ అధికారంలోకి వస్తే మూతపడిన జ్యూట్ పరిశ్రమలు తెరిపిస్తామని సీఎం జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చినప్పటికీ 2019లో అధికారం చేపట్టిన తర్వాత వైసీపీ ఎమ్మెల్యే సమక్షంలో జ్యూట్ మిల్లు స్థలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మి వేయడం చూస్తే కార్మికులు పట్ల ప్రభుత్వ వైఖరిని అర్థం చేసుకోవ చ్చునన్నారు. 2020 ఫిబ్రవరి నాటికి కార్మిలందరికి పిఎఫ్ బకాయిలు చెల్లిస్తామని ఎమ్మెల్యే సమక్షంలో ఒప్పందం జరిగిన ఇప్పటికి బకాయిలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. 1200మంది కార్మికులకు రూ. కిటి 63లక్షలు పిఎఫ్ సొమ్ము చెల్లించలేదన్నారు. వీరిలో 312మంది కార్మికులకు 55ఏళ్లు నిండడంతో పెన్షన్ రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.




వందలాది మంది కార్మికులు అనారోగ్యంతో మంచాన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. జ్యూట్ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు జ్యూట్ కార్మికుల పిఎఫ్ బకాయి చెల్లించేలా చూడాలని డిమాండ్ చేశారు. లేనిచో పోరాటం చేస్తామన్నారు. విలేకరుల సమావేశంలో సిఐటియు నాయకులు ఎస్.గోపాలం, బి.యుగంధర్, బి.గోపాల్ పాల్గొన్నారు.

# రావికమతంలో వాహనాలు విస్తృత తనిఖీ



**రావికమతం, మార్చి 28, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గురువా రం రావికమతం ఎస్సై ధనుంజయ నాయుడు ఆధ్వర్యంలో వాహనాలను అణువణువు తనిఖీ చేశారు. ఎన్నికల నియమావళి లో భాగంగా ఎస్పీ మురళీకృష్ణ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్సై తెలిపారు. 50 వేలకు మించి నగదు రవాణా, వాటాలను ప్రలోభాలకు గురి చేసే బహుమతులు మద్యం, ఆభరణాలు రవాణా నేరమన్నారు. అనుమ తులు లేకుండా వీటిని రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. సుమారు వంద వాహనాలును తనిఖీ చేసినప్పటికీ ఎటువంటి అక్రమ రవాణా కేసులు నమోదు కాలేదని ఎస్సై తెలిపారు.

# ఓట్ల నమోదుకు దరఖాస్తుల స్వీకరణ

**వంగర, మార్చి 28, మేజర్‌న్యూస్:** జిల్లాలోయువకులతో పాటు వివిధ కార ణాలతో తొలగింపునకు గురైన వారు ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చేనెల 16వతేదీ వరకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించింది. 18 ఏళ్లు పైబడిన యువతీ, యువకులతోపాటు వివిధ కారణా లతో అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లతో అక్రమంగా తొలగించిన వారు కూడా కొత్త ఓటును నమోదు చేసుకోవచ్చును. దరఖాస్తులను ఆన్‌లైన్‌తోపాటు మాన్యువల్‌గా బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు), తహసీ ల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో కూడా చేసుకోవచ్చునని అందులో పేర్కొన్నారు. చేర్పులు, మార్పుల కోసం ఫాం-8 దరఖాస్తులు చేసుకొనే వాటిపై సంబంధిత రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టను న్నారు. అర్హత ఉన్న వారికి సత్వరమే ఓటుహక్కు కల్పించనున్నారు. ఓట్ల తొలగింపునకు ఈసీ అనుమతి తప్పనిసరనీ పేర్కొన్నారు. ఓట్ల తొలగింపుల కోసం వచ్చే దరఖాస్తులపై విచారణ చేసి జిల్లా కేంద్రానికి పంపితే ఆ ప్రతిపాదనలు ఎన్నికల కమిషన్‌కు పంపుతారు. అక్కడ అనుమతి ఇచ్చిన తర్వాతనే వాటిని తొల గించాల్సి ఉంటుంది. చేర్పులు, మార్పుల కోసం వచ్చే దరఖాస్తు లను స్థానికంగానే మార్చుకునే వెసులుబాటును ఈసీ ఇచ్చింది.

నామినేషన్లకు రెండు రోజుల ముందు వరకు కొత్తగా ఓటుహ క్కు నమోదుకు అవకాశం కల్పించారు. దీం తో ఓటుహక్కును కోల్పోయిన వారితోపాటు 18 ఏళ్లు నిండిన వారు దరఖా స్తు చేసుకొనే అవకాశం కల్పించారు. ఓటుహ క్కు నమోదుకు ఈ అవకాశం కల్పించారు. దీంతో ఓటుహక్కును కోల్పోయిన వారితోపాటు 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు తిరిగి పొందేందుకు అవకాశం లభించింది.

# రేపు అరకులోయలో రన్ ఫర్ జీసస్




**అరకులోయ, మార్చి 28, మేజర్‌న్యూస్:** అరకులోయ పట్టణంలో ఈ నెల 30వ తేదీ శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆరాధన టీవీ రన్ ఫర్ జీసస్ ప్రాంతీయ సమన్వయకర్త రెవరెండ్ బి.ఈ. సంజీవ్ కుమార్ తెలిపారు. స్థానిక పర్యాటకాభివృద్ధి సంస్థ హరిత రిసార్ట్స్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ గుడ్ ఫ్రైడే ఈస్టర్ పండుగ సందర్భంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమం పెద్ద ఎత్తున ఏర్పాటు చేశామన్నారు. స్థానిక ఎన్టీఆర్ మైదానం వద్ద ప్రారంభమయ్యే రన్ ఫర్ జీసస్ కార్యక్రమం పోలీస్ స్టేషన్, ప్రధాన రహదారి, గిరిజన సహకార సంస్థ కార్యాలయం, ప్రాంతీయ ఆసుపత్రి మీదుగా క్రైస్తవ చర్చి వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ మేరకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో క్రైస్తవ సంఘ కాపరులు, నాయకులు, విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. గత సంవత్సరం నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి భిన్నంగా ఈ ఏడాది రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రెవరెండ్ బి. ఈ. సంజీవ్ కుమార్ క్రైస్తవులకు టోపీలు, జెండాలు, టీసర్టను పంపిణీ చేశారు. విలేకరుల సమావేశంలో రెవరెండ్ వి.ప్రభుదాస్, రెవరెండ్ కె. ఎలీషా, రెవరెండ్ కె.ఎస్. బాబురావు, రెవరెండ్ ఎస్.శ్యామ్సన్, రెవరెండ్ బిషప్ డానియల్, బిషప్ జి. ప్రసాదరావు, రెవరెండ్ కె.షామియల్, రెవరెండ్ పి. షడ్రక్, రెవరెండ్ బి.జాన్, రెవరెండ్ వి.మదన్, రెవరెండ్ జి. మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 28వ వార్డులో ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న బేబినాయన

## మాజీ మంత్రి పెద్దింటిని కలిసి మద్దతు కోరిన బేబీ నాయనా

**బొబ్బిలి: మార్చి 28: మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బొబ్బిలి పట్టణంలో గల 28వ వార్డులో తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవ శ్రీ బేబినాయన గురువారం గడప గడపకి వెళ్లి ప్రచారం చేస్తూ,ప్రజలతో మమేకం అయ్యి వారి మద్దతు కోరడం జరిగింది.ఈ ప్రచార కార్యక్రమంలో బేబినాయన పాటుగా గౌరవ మాజీ శాసనసభ్యులు శ్రీ తెంటు.లక్షుంనాయుడు గారు,జనసేన పార్టీ ఇంచార్జ్ గౌరవ శ్రీ గిరడ.అప్పలస్వామి పాల్గొన్నారు. అనంతరం మాజీ మంత్రి పెద్దింటి జగన్మోహనరావు ను బేబీ నాయనా కలిసి మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో 28వ వార్డు ఇంచార్జ్ కెల్ల చిన్నారావు, మాజీ కౌన్సిలర్ పిల్ల రామారావు,వార్డు సభ్యులు తర్లాడ కిషోర్ ,నెల్లి. శంకరరావు ,పట్టణ అధ్యక్షులు రాంబార్కి.శరత్ బాబు,జనసేన పార్టీ నాయకులు పెద్దింటి.మనోజ్,జనసేన పార్టీ నాయకులు లంక.రమేష్ రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి అల్లాడ.భాస్కరరావు, రాష్ట్ర పెన్షన్లు సంఘ అధ్యక్షుడు రౌతు.రామమూర్తి నాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ పువ్వల. శ్రీనివాసరావు,పట్టణ ఫ్లోర్ లీడర్ గెంబలి.శ్రీనివాసరావు,వాణిజ్య విభాగం



అధ్యక్షులు సుంకరి.సాయిరమేష్,మండల పార్టీ అధ్యక్షులు వాసిరెడ్డి, సత్యనారాయణ మున్సిపాలిటీలో గల ప్రస్తుత మరియు మాజీ కౌన్సిలర్స్, క్లస్టర్ ఇన్చార్జిలు,యూనిట్ ఇంచార్జిలు,బూత్ ఇన్చార్జిలు,పట్టణ మరియు మం డల స్థాయిలో గల తెలుగుదేశం-జనసేన పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు యావన్మంది కూడా పాల్గొనడం జరిగింది.

# పూర్వ వైభోగం కొనసాగాలి

## వైసీపీ సీనియర్ నాయుకు జి.వి.రవిరాజు



విశాఖపట్నం, మార్చి 27, మేజర్‌న్యూస్:వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభోగం కొనసాగుతుందని వైసీపీ మాజీ జిల్లా సమన్వయ కర్త జి.వి.రవిరాజు పేర్కొన్నారు. ఈమేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో గురువారం కేకే రాజు సమక్షంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జి.వి.రవిరాజు పలు విషయాలు చర్చించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత కారణాల వల్ల 2014 ఎన్నికల తర్వాత రాజకీయ కార్యకలాపాలకు దూరంగా ఉన్నని 2024 ఎన్నికల ప్రకటన నేపథ్యంలో తిరిగి క్రియాశీలం వ్యవహరిస్తున్ననని విశాఖ పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ ఆవిర్భావం నుండి 2014 వరకూ అనేక బాధ్యతలు నిర్వర్తించిన విషయం వివరించారు.2019 ఎన్నికల మేనిఫెస్టోలో పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి, తన వల్ల మేలు జరిగితేనే ఓటు వేయాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్రెడ్డి చేసిన ప్రకటన ఆయన నిజాయితీ, చిత్తశుద్ధికి నిదర్శన మన్నారు.పార్టీకి దూరమైన వారిని తిరిగి దగ్గరకు తీసుకునే క్రమంలో జగన్మోహన్రెడ్డి ని తాడేపల్లిలోని వారి కార్యాలయంలో కలిశాననీ విశాఖ ఉత్తర నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు, పార్లమెంట్ అభ్యర్థి బొత్సా ఝాన్సి లక్ష్మి విజయానికి పూర్తి సహకారం అందిస్తూ వారితో కలసి పనిచేయాలని, పార్టీ విజయానికి కృషిచేయాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆదేశించారనీ అన్నారు. 2019 నుంచి జగన్ పాలనను చూసిన విశాఖ ప్రజలు, ముఖ్యంగా పేద, మధ్యతరగతి వారు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలన మరల వచ్చిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారనీ ఈనేపథ్యంలో ఎన్నికలలో ఉమ్మడి విశాఖ జిల్లాలో అన్ని స్థానాలూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వశమవుతాయనటంలో సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వై ఎస్ అర్ సి పి జిల్లా అధ్యక్షుడు కోల గురువులు, బొగ్గు శ్రీను , పేడాడ రమణ కుమారి, అనూష పట్నాయక్, కె వి బాబా తదితరులు పాల్గొన్నారు

## బూడి ముత్యాలనాయుడునికి అభినందనలు తెలిపిన పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్

### మద్దతు తెలిపిన పలువురు సీనియర్ జిల్లా నాయకులు



దేవరాపల్లి, మార్చి 28 మేజర్‌న్యూస్:సాశీస్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పట్ల పరిపూర్ణ అవహగానా కలిగిన వ్యక్తి ముత్యాల నాయుడని, కూటమి అభ్యర్థి సియం రమేష్ గతమంతా అవినీతి మాయానని, ప్రజలకు అందుబాటులో ఉండే విషయంలో ముత్యాలనా యుడు కి రమేష్ కి చాలా వ్యత్యాసం ఉందని పలువురు జిల్లా నాయకులు తెలిపారు. అనంతరం పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ తారువలోని డిప్యూటీ ముత్యాలనాయుడుని కలిసి అభినందనలు తెలిపారు. పలువురు నాయకులు విచ్చేసి ఎంపీ అభ్యర్థిగా బూడి ముత్యాలనాయుడు ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేసి మద్దతు తెలిపారు. పరవాడ జడ్పిటిసి పిఎస్ రాజు, వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శివాజీ , నర్సీపట్నం సీనియర్ నాయకులు బొలిమ నరసింహమూర్తి మొదలైన వారు ఉన్నారు.

## ఆనంద్‌ను ఆశీర్వదించండి

### ఎన్నికల ప్రచారంలో మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

### జన సందోహంలో పశ్చిమ ఎన్నికల ప్రచారం



విశాఖపట్నం: విశాఖ పశ్చిమ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆడారి ఆనంద్ కుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఆడారి ఆనంద్ కు మద్దతుగా విశాఖ పశ్చిమ నియోజక వర్గంలో ప్రచారం చేపట్టారు. విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీతో కలిసి మేయర్ ఎన్నికల ప్రచారం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో పర్యటిస్తున్న మేయర్ ఝాన్సీతో పాటు ఆనంద్, డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్ తో కలిసి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ ఆదర్శ వంతన పాలనను దేశంలో పలు రాష్ట్రాలు స్ఫూర్తిగా తీసుకుంటున్నామని కొనియాడారు. ఏక కాలంలో అభివృద్ధి, సంక్షేమాన్ని అమలు చేసిన ముఖ్యమంత్రిగా జగన్ పేరొందారన్నారు. ఆనంద్ కూడా స్వతహాగ మంచి వ్యక్తి అని, విద్యావేత్త అని, సాయం చేయడంలోనూ ముందుంటారని మేయర్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేద్దామని, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యేగా ఆనంద్ ను గెలిపించి జగన్ కు బహుమతిగా ఇద్దామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు

## పశ్చిమ నియోజకవర్గంలో బొత్స ఝాన్సీ ఎన్నికల ప్రచారం...



మర్రిపాలెం, మేజర్ న్యూస్: విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థిని బొత్స ఝాన్సీలక్ష్మి, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ తో కలిసి గురువారం 52వ వార్డు పరిధిలో కరాస ప్రాంతంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ మేరకు ప్రజలతో కొంతసేపు ముచ్చటించారు. రానున్న ఎన్నికల్లో తమకు మద్దతు తెలిపి, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వారి వెంట మేయర్ హరి వెంకట కుమారి, పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు పేడాడ రమణకుమారి తదితరులు ఉన్నారు.

## తానంలో ఒరిస్సా మద్యం పట్టివేత



పరవాడ ,మర్చి 28 ,మేజర్ న్యూస్‌ఒరిస్సా రాష్ట్రం ఇచ్చాపురంలో మద్యం కొనుగోలు చేసి దానిని బొలెరో వాహనంతో తరలించి అమ్మకాలు చేస్తుండగా తానాం వద్ద సిఐ బాల సూర్యరావు ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి పట్టుకున్నారు .ఈ సంఘటనపై సిఐ బాల సూర్యరావు గురువారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెందుర్తికి చెందిన పాత్రో మరియు కొత్తవలస గ్రామానికి చెందిన లేంక గౌరి శంకర్ లు ఒడిస్సా నుండి ఆక్రమముగా మద్యంను తీసుకొని వచ్చి పరవాడ మండలం తానాం లో అమ్ముతున్నారనే ముందస్తు సమాచారం రావడంతో తాము దాడులు చేశామని అన్నారు. ఈ మేరకు తమ సిబ్బంది సహాయంతో తానాం శివారులో ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి రూ.19,194 లు విలువ గల ఒడిస్సాకు చెందిన 146 మద్యం బాటిల్స్ లను మరియు మద్యంను తరలించడానికి ఉపయోగించిన బోలెరో వాహనమును స్వాదీనపర్చుకొని, సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. ఇటీవలకాలంలో పరవాడ మండలంలో బెల్ట్ షాపులను అరికట్టడంలో సీఐ బాల సూర్యరావు కఠినంగా వ్యవహరిస్తూ అక్రమ మధ్య%శీ% అమ్మకాలు జరగకుండా చూస్తున్నారు. వీటిలో భాగంగానే ప్రతిరోజు గ్రామాల్లో అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తులను అదుపులోనికి తీసుకొని కేసులు నమోదు చేసి వారి నుండి మద్యం బాట్లను స్వాధీనం చేసుకుంటున్నారు. అక్రమ మద్యం అమ్మకాల పై సిఐ తీసుకుంటున్న చర్యలు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## రోడ్డుపై వ్యాపారం చేస్తున్న తోపుడుబళ్లను పక్కకు తప్పించాలి

భీమునిపట్నం, మార్చి 28, మేజర్ న్యూస్ :నిత్యం రద్దీగా ఉన్న అనిట్స్, ఎన్నారై హాస్పిటల్ దగ్గరలో నడిరోడ్డుపై విస్తారంగా తోపుడుబల్లు తో వ్యాపారం సాగిస్తూ అక్కడ కొబ్బరి బోండాలు మరియు ఆపిల్ పండ్లు దుకాణాలు షాపులు చెత్త రోడ్డుపై వేయడం తో అక్కడ రద్దిగా వున్న రోడ్డులో పశువులు.పందులు.దుకాణం దగ్గర చెత్త కోసం రావడంతో మార్గం మధ్యలో వెళ్లే పేషెంట్లు ఇబ్బందులు పడటం తో పాటు ఎక్సిడెంటెల్ గా కాళ్ళు విరిగి హాస్పిటల్ చేరి చికిత్స పొందుతున్నారు ఈ లాంటి సంగటనలు జరగకుండా ప్రజలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా గౌరీ పరమేశ్వరుల పంచలోహ ఉత్సవ విగ్రహ ప్రతిష్ట

### దర్శించుకున్న ప్రముఖులు.



అనకాపల్లి, మార్చి 28, మేజర్ న్యూస్: అనకాపల్లి ప్రసిద్ధి చెందిన శ్రీ కుంచా వారి గౌరీ పరమేశ్వరుల పంచలోహ ఉత్సవ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. విరాళదాత, ప్రముఖ వ్యాపారవేత్త మావూరి వెంకటరమణ పద్మావతి ఆర్థిక సహకారంతో తయారుచేసిన పంచలోహ విగ్రహలకి 108 కలశ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, హెూమము నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారిని మాజీమంత్రి, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ, జిల్లా మాజీ టిడిపి అధ్యక్షులు దాడి రత్నాకర్ దర్శించుకున్నారు.ఆలయ కమిటీ సభ్యులు వీరినిసాదరంగా అహ్వానించి ఘనంగా సత్కరించారు. ప్రముఖ బిల్డర్ కాంద్రేగుల నాయుడు భాగ్యలక్ష్మి దంపతులు ఆర్థిక సహకారంతో ఆలయం వద్ద భారీ అన్న సమారాధని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఎం వీరభద్రరావు, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు పాండ్రంకి సత్యారావు, కోరుకొండ సాంబశివరావు, కొమ్మోజి రామకృష్ణ, పాలూరి శ్రీనివాసరావు, ఉత్సవ కమిటీ సభ్యులు, కుంచా వారి కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

## నూకంబిక జాతర గోడపత్రికలు, కరపత్రాలు ఆవిష్కరణ.



అనకాపల్లి, మార్చి 28, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర ఇలివేల్పు శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానంలో గురువారం వచ్చే నెల 7వ తదిన జాతర, 8న కొత్త అమావాస్య సందర్భంగా బాలాలయం మండపంలో భక్తులు సమక్షంలో జాతర గోడపత్రికలు, కరపత్రాలు ఆలయ సహాయ కమిషనర్ బండార్ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు.